



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY






సంపుటి 10 | సంచిక 178 | కర్నూలు | శనివారం జూలై 26 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## ఎలక్ట్రానిక్స్ తయారీలో రంగంలో చైనా పెట్టుబడులకు సానుకూల సంకేతాలిచ్చిన భారత్



న్యూఢిల్లీ, జూలై 25(శ్రీచక్ర) : ఎలక్ట్రానిక్స్ తయారీలో రంగంలో చైనా పెట్టుబడు లకు భారతదేశం సానుకూల సంకేతా లను పంపుతోంది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఇరుదేశాలు ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడేలా అడుగులు వేస్తున్నందున ఇది సాకారమయ్యే సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. ప్రపంచంలోనే ఎలక్ట్రానిక్స్ తయారీలో చైనాది పైచేయి. చైనా ప్రస్తుతం ఈ రంగంలో 60% ఆధిపత్యం చెలాయిస్తోంది. ఈ క్రమంలో భారత్ కూడా ఎలక్ట్రానిక్స్ రంగంలో మరింత ముందుకు సాగాలని ప్రయత్నిస్తోంది. కావున చైనాతో కలిసి ముందుకు వెళ్లడం భారత్ కు ఉపయుక్తంగా ఉంటుందని చెబుతున్నారు.తాజాగా, చైనీయులకు టూరిస్ట్ వీసాల పునఃప్రారంభ ప్రక్రియను భారత్ చేపట్టడం, భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఇటీవల చైనా పర్యటన కారణంగా ఇరు దేశాల మధ్య మళ్లీ స్నేహపూర్వక వాతావరణం కనిపిస్తోంది. డిక్సన్ టెక్నాలజీస్ సంస్థ చైనాకు చెందిన పలు సంస్థలతో భాగస్వామ్యాలను మరింత వేగవంతం చేస్తోంది. అటు, చైనీస్ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ వివోతో జాయింట్ వెంచర్ కూడా ముందుకు సాగుతోంది. అటు, ఫాక్స్‌కాన్ సంస్థ చైనీస్ కార్మికులను వెనక్కి పిలిపించడం అంశం కూడా భారత ఎలక్ట్రానిక్స్ పరిశ్రమపై పెద్దగా ప్రభావం చూపదని చెబుతున్నారు. దీంతోపాటు, అరుదైన భూ అయస్కాంతాలకు సంబంధించిన దిగుమతి పరిమితులపై చైనా నుంచి సడలింపులు ఉంటాయని భావిస్తున్నారు.




విశాఖపట్నం, జులై 25(శ్రీచక్ర) : ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారిందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. అందులో భాగంగా ఈ వాయుగుండం పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ పరిసర ప్రాంతాల్లో తీరాన్ని తాకిందని తెలిపింది. దీని ప్రభావంతో రానున్న నాలుగు రోజుల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పడతాయని పేర్కొంది. ఈ రోజు.. అంటే శుక్రవారం ఉత్తర కోస్తా జిల్లాలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది.ఈ వాయుగుండం కారణంగా.. కోస్తా తీరంలో గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గరిష్ఠంగా 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచించింది. అలాగే ఉత్తర కోస్తా తీరా ప్రాంతంలోని పోర్టుల్లో మూడో నంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందని స్పష్టం చేసింది.అయితే దక్షిణ కోస్తా తీరంలో ఒకటో నంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందని స్పష్టం చేసింది. ఇక ఈరోజు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఆ క్రమంలో ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్ ప్రకటించింది వాతావరణ కేంద్రం. గడిచిన 24 గంటల్లో పాలకొండలో అత్యధికంగా ఐదు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వివరించింది.

## పేదల బతుకుల్లో వెలుగును నింపేలా పీ4

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి




నంద్యాల , జూలై 25(శ్రీచక్ర) –జిల్లాలో పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు.శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు అమరావతి సచివాలయం నుంచి పీ4పై జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.నంద్యాల కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్‌కలెక్టర్‌సి. విష్ణు చరణ్, జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో పేదరిక నిర్మూల నకు సంపన్నులందరూ ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. నంద్యాల జిల్లా లో చాలామంది సంపన్నులు ఉన్నారని వారందరూ ముందుకు వచ్చి జిల్లాకు కేటా యిం చిన లక్ష్యాన్ని అధి గమించేం దుకు కృషి చేయాలన్నారు. పీ4 కార్య క్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోం దని, పేద కుటుంబాల సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని దీనిని విజయ వంతం చేసేందుకు అత్యు త్తమ విధానాలను జిల్లా అంతట అమలు చేయాలని అధికారులకు సూచించారు.జిల్లాలో కార్పొరేట్ సంస్థలు కూడా కలిసి వచ్చేలా చూడాలన్నారు. అధికారులు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికి చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్నారు. బంగారు కుటుం బాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పి 4, లక్షసాధన కొరకు అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.








### సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం

అమరావతి,జులై 25(శ్రీచక్ర) :తన అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలనుదత్తత తీసుకుంటున్నట్లుఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. జీరో పావర్టీ పీ4పైసమీక్షలోభాగంగాశుక్రవారంనాడుసచివాలయంలో అధికా రులు, ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా క్యాప్షన్‌తో పీ4 లోగోను ఆయన ఆవిష్కరించారు.అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..ఏపీలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు వివరించారు. బంగారు కుటుంబాలకు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించిన సంగతి తెలిసిందే.ఆక్రమంలోపీ4మార్గదర్శులుగా ముఖ్య మంత్రితోపాటు ఆయన కుటుంబసభ్యులు భాగస్వాములుగా మారారు. ఈ కాన్ఫరెన్స్‌కు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నియోజకవర్గాల స్పెషల్ ఆఫీసర్లు హాజరయ్యారు.

## కర్నూలులోని టెస్టింగ్ రేంజ్‌లో డ్రోన్ మిసైల్ ప్రయోగంపై సీఎం చంద్రబాబు హర్షాతిరేకాలు




అమరావతి, జులై, 25:(శ్రీచక్ర) కర్నూలులోని టెస్టింగ్ రేంజ్‌లో డీఆర్‌డీఓ డ్రోన్ ద్వారా మిసైల్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మన దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థ వృద్ధికి దోహదపడటం ఆంధ్రప్రదేశ్ కు గర్వంగా ఉందని చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ లో జంఎ-లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణి పరీక్ష విజయవంతం చేసిన శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలకు అభినందనలు తెలిపారు. మన దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని చంద్రబాబు అభివర్ణించారు. జఒఖఉఓ-ఎ3 విజయం ఆత్మనిర్భర్ భారత్ నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చంద్రబాబు అన్నారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన ట్వీట్ కు ప్రతిస్పందనగా చంద్రబాబు ఈ సందేశమిచ్చారు.ఇలా ఉండగా, భారత రక్షణ రంగ పరిశోధన సంస్థ (డీఆర్‌డీఓ) మరో విజయాన్ని అందుకుంది. డ్రోన్ ద్వారా ప్రిసిషన్ గైడెడ్ మిసైల్-వీ3ని (యూఎల్‌పీజీఎమ్) విజయవంతంగా ప్రయోగించింది. కర్నూల్‌లోని నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్‌లో ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ ప్రయోగంలో డీఆర్‌డీఓతో పాటు రక్షణ రంగానికి చెందిన పలు సంస్థలు పాల్గొన్నాయి. పరీక్ష విజయవంతం కావడంపై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. స్వదేశీ రక్షణ రంగ సామర్థ్యాల అభివృద్ధికి ఈ ప్రయోగం గొప్ప ప్రోత్సాహకమని వ్యాఖ్యానించారు.

## రాజధాని అమరావతిపై దుష్ప్రచారాలు

### పనిగట్టుకుని చేసేవాటిని నమ్మకండి
### అమరావతి నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నారాయణ



అమరావతి,జూలై25: (శ్రీచక్ర) రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు...ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు.అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి...సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ -1,-టైప్ -2,గ్రూప్ -డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు... అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మంత్రిమాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది...అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత -టె-ండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు...న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీ-లు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ- చెన్నై,ఐఐటీ- హైదరాబాద్ నిపుణులతో కమిటీ-లు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం...ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు...అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి...నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్ల- నిర్మిస్తున్నాం...వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం... వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది...మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు- రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది..కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం...ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్సిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి...ముందుగా ఈ రెండు యూనివర్శిటీ-లు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటు-లోకి తీసుకురానున్నాయి...అలాగే ఈ రెండు యూనివర్శిటీ-లు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటు-చేయనున్నాయి...ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తిచేస్తున్నామన్నారు మంత్రి నారాయణ. రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు...వర్షాల వల్ల కొంచెం ఇబ్బంది ఉందని....ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేసామని అన్నారు...360 కిమీ మేర ట్రంక్ రోడ్లు,1500 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లకు -టె-ండర్లు పూర్తయ్యాయి...కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ- కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు. గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదు...

# సంపాదకీయం

## ఏడాదిలో 23 వేలకోట్లు

ప్రస్తుత కాలంలో డిజిటల్ ప్రపంచం రోజురోజుకు విస్తరిస్తోంది. ప్రజలు అనేక పనుల కోసం నెట్ ఉపయోగిస్తున్నారు, అదే సమయంలో సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో పలు యాప్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని కేంద్ర సూచించింది. రోజురోజుకూ ఓ వైపు డిజిటల్ వినియోగం పుంజుకుంటున్న నేపథ్యంలో మరోవైపు సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. సైబర్ కేటుగాళ్లు సామాన్య ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త మార్గాలను ఉపయోగిస్తున్నారు. కొంత మందికి వాటి గురించి అవగాహన లేకపోవడం వల్ల ఈ నేరాలకు బలవుతున్నారు. కొందరు తెలియకుండానే వారి ఫోన్‌లను నేరస్తులకు అనుమతి ఇస్తున్నారు సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఎప్పుడూ ఎవరో ఒకరు మోసగాళ్ల బారిన పడుతున్న వార్తలు వింటూనే ఉన్నాం. ఇటీవల కేంద్ర హోం మంత్రిత్వ శాఖ లోక్‌సభలో వెల్లడించిన గణాంకాల ప్రకారం.. గతేడాది సైబర్ మోసగాళ్లు దేశవ్యాప్తంగా ప్రజల నుంచి ఏకంగా రూ. 22,845 కోట్లను అక్రమంగా దోచుకున్నారు. ఇది ఏపీ రాజధాని అమరావతి కోసం ప్రభుత్వం ఖర్చు పెడుతున్న దాని కంటే ఎక్కువ. 2023లో సైబర్ నేరాల వల్ల రూ. 7465 కోట్ల నష్టం జరగ్గా, 2024లో ఇది ఏకంగా 206 శాతం పెరిగినట్లు స్పష్టమవుతోంది. ఈ పెరుగుదల సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఎంతగా పెరిగిపోయాయో తెలియజేస్తోంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లోక్‌సభలో మాట్లాడుతూ.. నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్లో మొత్తం 36.40 లక్షల ఆర్థిక మోసాల కేసులు నమోదయ్యాయని తెలిపారు. 2023లో ఆర్థిక మోసాలకు సంబంధించి 24.4 లక్షల కేసులు నమోదయ్యాయి. ఈ సంఖ్యను బట్టి చూస్తే ప్రతేడాది ప్రజలు మోసపోతున్న ఘటనలు పెరుగుతున్నాయని స్పష్టమవుతోంది. నమోదైన మొత్తం సైబర్ నేరాల కేసుల సంఖ్యను పరిశీలిస్తే, 2024లో 22.7 లక్షల కేసులు నమోదయ్యాయి. కాగా, 2023లో ఈ సంఖ్య 15.9 లక్షలు మాత్రమే. ఇది ఏకంగా 42 శాతం పెరుగుదలను సూచిస్తోంది. ఇది నిజంగా షాకింగ్ విషయమే. ఈ గణాంకాలు సైబర్ సేఫ్టీ పట్ల మనం ఎంత అప్రమత్తంగా ఉండాలో తెలియజేస్తున్నాయి. సైబర్ నేరాలను అరికట్టడానికి భారత ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది 2019లో ప్రారంభించింది. ఆర్థిక మోసాలను వెంటనే నివేదించడానికి, మోసగాళ్లు డబ్బును దారి మళ్లించకుండా నిరోధించడానికి ప్రభుత్వం 2021లో సీఎఫ్?సీఎఫ్?ఆర్ఎంను ప్రారంభించారు. సీఎఫ్?సీఎఫ్?ఆర్ఎం ఇప్పటివరకు 17.8 లక్షలకు పైగా ఫిర్యాదులలో రూ. 5489 కోట్లకు పైగా డబ్బును కాపాడగలిగింది. అంటే, మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా డబ్బును తిరిగి పొందడానికి అవకాశం ఉంది. సైబర్ నేరగాళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. పోలీస్ అధికారుల సమాచారం ఆధారంగా కేంద్ర ప్రభుత్వం 9.42 లక్షలకు పైగా సిమ్ కార్డులను, 2,63,348 ఐఎంఈఐ నంబర్‌లను బ్లాక్ చేసింది. పోలీసులు ఇప్పటివరకు 10,599 మంది నిందితులను అరెస్టు చేశారు. దుబాయ్, చైనా, కంబోడియా, తైవాన్ వంటి దేశాల నుండి సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అయితే విదేశాలలో కూర్చొని ఉన్న సైబర్ మోసగాళ్ళు భారతీయ బ్యాంకు ఖాతాల ద్వారా మోసం చేస్తున్నారు. కోట్ల రూపాయల లావాదేవీలు చేయడానికి కరెంట్ ఖాతాలను ఉపయోగిస్తున్నారు. ఈ సైబర్ మోసగాళ్ల డబ్బు లావాదేవీల కోసం బ్యాంకు ఖాతాలను విక్రయించే ముఠా గుట్టు రట్టయింది. బ్యాంకు ఖాతాలను అమ్ముతున్న నిందితులు బెంగళూరు, బెంగళూరు గ్రామీణ ప్రాంతాలకు చెందిన సునీల్, ప్రకాష్, లక్ష్మీశ పుట్టస్వామయ్యలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నిందితులకు విదేశాల్లో ఉన్న సైబర్ మోసగాళ్లతో సంబంధాలు ఉన్నాయి. నిందితులు బెంగళూరు, తుమకూరు, రామనగర, బెంగళూరు గ్రామీణ ప్రాంతాల్లోని రోజువారీ కూలీ కార్మికులు, మురికివాడల నివాసితులకు రూ. 5,000 ఇచ్చి, వారి ఆధార్ కార్డులను ఉపయోగించి సిమ్ కార్డులు, చిన్న పారిశ్రామిక వ్యవస్థాపకులుగా చెప్పుకునే పత్రాలను సృష్టించేవారు. తర్వాత వారు దానిని ఉపయోగించి జాతీయం చేసిన బ్యాంకుల్లో కరెంట్ ఖాతాలను తెరిచారు. ఆపై వారు బ్యాంకు ఖాతాలను, లింక్ చేసిన సిమ్ కార్డులను మోసగాళ్లకు ఇచ్చేవారు. ప్రతి ఖాతాను సైబర్ మోసగాళ్లకు రూ. 50,000 కు అమ్మేవారు. ఈ ముఠా ఇప్పటివరకు 357 బ్యాంకు ఖాతాలను విక్రయించింది. సైబర్ మోసగాళ్లు ఈ బ్యాంకు ఖాతాల నుండి రూ. 150 కోట్ల లావాదేవీలు చేశారు. నకిలీ బ్యాంకు ఖాతాలను తెరవడంలో కొంతమంది బ్యాంకు సిబ్బంది, మేనేజర్లు కూడా పాల్గొన్నారని దర్యాప్తులో వెల్లడైంది. సైబర్ మోసగాళ్ళు తాము మోసం చేసిన డబ్బులో 30 శాతం భారతదేశంలో ఖర్చు చేశారు. మిగిలిన 70 శాతం డబ్బును హవాలా ద్వారా బదిలీ చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసును ప్రస్తుతం సీసీబీ సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ మోసగాళ్లు రోజుకో కొత్త పద్ధతిలో మోసాలకు పాల్పడుతున్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. అనుమానాస్పద లింకులు, ఈమెయిల్‌లకు దూరంగా ఉండాలి.

## విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకోవాలి : డాక్టర్. శంకర్ శర్మ







కర్నూలు స్పోర్ట్స్, జూలై 25 (శ్రీచక్ర) :కర్నూలు నగరంలోని డాక్టర్స్ కాలనీలో గల బాష్యం పాఠశాలలో ఫ్రెషర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడారు. ఫ్రెషర్స్ డే అంటే ఉల్లాసంగా ఉత్సాహంగా గడపడం అన్నారు. నిజంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండడం అంటే నిశబ్దంగా ఉండడం అని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో పెద్దలు, ఉపాధ్యాయులు చెప్పే విషయాలు వినాలన్నారు. విద్యార్థి దశలో తాను బాగా చదువు కోవడంతో నేడు ఉన్నత స్థానంలో ఉన్నానని అప్పుడు పరిస్థితులు ఎంతో కష్టంగా ఉండేదని ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవన్నారు. తమ పిల్లలు మంచి స్థానంలో ఉండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని మంచి పాఠశాలలో చదివిస్తున్నారు అని ఆయన తెలిపారు. ఎవరైతే విద్యార్థి దశలోనే కష్టపడి చదువుకుంటారో వారే భవిష్యత్తులో ఉన్నతస్థానంలో ఉంటారన్నారు. విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని దృఢమైన సంకల్పంతో సమయం వృదా చేసుకోకుండా సాధించుకోవాలన్నారు. సెల్ ఫోన్ లో జ్ఞానాన్ని పెంచుకునే విషయాలు చూడాలని అనవసరంగా సమయాన్ని వృదా చేసే ఇతర విషయాలు చూడకూడదన్నారు. చదువుతో పాటు మంచి ఆరోగ్యం కోసం కురగాయలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. ప్రతి రోజు వ్యాయామం, క్రీడలతో పాటు కొంత సమయం నిశబ్దంగా ఉంటే ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు ఈ పట్టాదారు పాస్ బుక్ లు ఇవ్వాలి:తహసీల్దార్‌కు రైతుల మొర



మంత్రాలయం, జూలై 25, (శ్రీచక్ర) : స్థానిక మంచాల గ్రామంలో అనుభవంలో ఉన్న భూముల ను ఆన్లైన్ లో తమ పేర్లను నమోదు చేసి రైతులకు ఈ పట్టాదారు పాస్ బుక్ లు ఇవ్వాలని రైతులు తహసీల్దార్ కె. రమాదేవి కి మొర పెట్టుకున్నారు. శుక్రవారం గనేకంటి సున్నం భీమయ్య కుమారుడు గనేకంటి సున్నం రఘు ఆధ్వర్యంలో సుమారు 10 మంది రైతులు తమ సమస్యను పరిష్కరించాలని ఆమెకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు కామాటి రాఘన్న మాట్లాడుతూ, గత 3 వందల ఏళ్లుగా తమ పెద్దల కాలం నుంచి సంభందిత భూముల్లో ఇప్పటికీ సాగులో ఉన్నామని తెలిపారు. సదరు భూములను ఇనాం భూములుగా వర్గీకరించి పైమాసి, సర్వే నెంబర్లను ఇన్నాం రద్దు మరియు రైతువారీగా మార్చే 1956 చట్టం ప్రకారం 1975 లో మా పెద్దలకు అప్పటి ఆదోని ఇనాం డిప్యూటీ తహసీల్దార్ వి. నోటీసులు కొందరికే జారీ చేశారని పేర్కొన్నారు. అయితే మా పెద్దలు నిరక్షరాశ్యులు కావడం వల్ల హాజరు కాలేదని తెలిపారు. 1970 లో రైతులకు ఎలాంటి సమాచారం కానీ నోటీసులు కానీ ఇవ్వకుండా భూములను రీ సర్వే చేశారని ఫైర్ లాండ్ రిజిస్టర్ ను తయారు చేశారని,ఎఫ్ ఎల్ ఆర్ లో తమకు చెందిన సర్వే నెంబర్లు నమోదు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ లు అయినా కూడా పట్టాదారు పాస్ బుక్ లు పొందలేక పోతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజా వేదిక ఏర్పాటు చేసి విచారణ జరిపి తమకు చెందిన భూములనుఆన్లైన్‌లో నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వీరయ్య శెట్టి, వై. నరసింహులు కామాటి గోవిందు వనికె గురురాజ హండే అనుమంతుబంగి శ్రీనివాసులు పిల్లి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో దూకి మహిళ ఆత్మహత్య






మంత్రాలయం, జూలై 25, (శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో కురువ పద్మావతి (36)చెరువు లో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. మంత్రాలయం ఎస్సై శివాంజల్ తెలిపిన వివరాల మేరకు, వగరూరు గ్రామానికి చెందిన కురువ పద్మావతిని కంబళదిన్నె గ్రామానికి చెందిన నాగేంద్రతో వివాహం అయింది. అయితే భర్త నాగేంద్ర దాదాపు 12 ఏళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా,పుట్టినిల్లు అయిన వగరూరులోనే ఒంటరి జీవనం కొనసాగిస్తుండేది. అయితే గత ఏడు నెలల క్రితం ఆమెకు పక్షవాతం వచ్చి అనారోగ్యానికి గురైనది. మానసిక స్థితి సరిగా లేక 23 వ తేదీ బుధవారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని, తీరా చూస్తే వగరూరు చెరువులో పడి మృతి చెందిన మృత దేహం తేలియాడుతూ కనిపించిందని, అనారోగ్యం సమస్య కారణంగా చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని ఉంటుందని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయటం జరిగిందని ఎస్సై శివాంజల్ తెలిపారు.

## పేదరికం లేని సమాజమే టిడిపి ప్రభుత్వ ధ్యేయం..

**-నియోజకవర్గం లో 10 వేల బంగారు కుటుంబాలు ఎంపిక**
**-టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

మంత్రాలయం, జూలై 25, (శ్రీచక్ర) : రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే టిడిపి ప్రభుత్వ ధ్యేయం అని మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ మాధవరం రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ నేతృత్వంలో స్వర్ణాంధ్ర-పి4 ఫౌండేషన్ తొలిజనరల్‌బాడీసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, మన నియోజకవర్గంలో 6-10వేల బంగారు కుటుంబాలు ఎంపిక కానున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మందిమార్గదర్శకులను గుర్తిసామని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా పనిచేస్తూ 2029 నాటికి రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సూచించారని తెలిపారు. పీ-4 వల్ల సంక్షేమ పథకాల్లో కోత ఉండదని ఇది సంక్షేమానికి అదనమని స్పష్టం చేశారు. పీ-4 పథకంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం లో మంత్రాలయం లో ఇళ్ల స్థలాలు డబ్బు ఉన్న వాళ్లకే ఇచ్చారని నిరుపేదలకు ఇవ్వలేదని ఎంపిటిసి సభ్యులు మేకల వెంకటేష్ వారి దృష్టికి తీసుకెళ్లారు. . దీనికి ఇన్చార్జ్ మాధవరం రాఘవేంద్ర రెడ్డి విచారణ కాన్ఫిరెన్స్ జూమ్ కార్యక్ర మంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ నూర్జహాన్, తహసీల్దార్ రమాదేవి,విద్యుత్‌ఏఈ గోవింద్, నరవ రమాకాంత్ రెడ్డి గారు, నరవ శశిరేఖ గారు,నాలుగు మండలాల ఎంపీడీవోలు,ఎమ్మార్వోలు అధికారులు , సచివాలయం సిబ్బంది,సర్పంచ్ లు,ఎంపీటీసీ లు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం పోస్టర్ విడుదల

### పిల్లల హక్కులకు ప్రాధాన్యత :జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




కర్నూలు, జూలై 25 (శ్రీచక్ర): మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రతి సంవత్సరం నిర్వహించబడే ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరించుకుని, కర్నూలులో కోనేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ శుక్రవారం ఈ దినోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పిల్లలకు న్యాయపరమైనహక్కులుచాలాముఖ్యం. బాల కార్మికులు, బాల్య వివాహాలు, పిల్లల అక్రమరవాణా,బాలభిక్షాటనవంటి సమస్యలను సమూలంగా నిర్మూలించాల్సినఅవసరం ఉంది" అని పేర్కొన్నారు. ప్రజలు ఈ తరహా ఘటనలనుగమనిస్తే,వెంటనేచైల్డ్ హెల్ప్ లైన్ 1098, లేదా 112,100వంటిటోల్‌ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. పిల్లలకు రక్షణ, సంరక్షణ కల్పించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. పిల్లల హక్కుల కోసం పనిచేస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ బృంద సేవలను ప్రశంసించిన జిల్లా ఎస్పి గారు, తక్షణమే ఎఫ్ఐఆర్‌లు, జీడీలు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. ఈ భాగస్వామ్యంతో పోలీసు శాఖతో సమన్వయం బలపడినట్టు, పిల్లల రక్షణ వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారుతోందని వ్యాఖ్యానించారు. అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించేందుకు జనజాగరణ కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పిల్లల అక్రమ రవాణాలో పాల్గొనే వారికి కఠిన శిక్షలు విధించబడతాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యుడు మధు సుధాకర్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ జిల్లా కోఆర్డినేటర్ మౌనిక, ఏరియా కోఆర్డినేటర్ ముని స్వామి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ సుంకన్న, మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.


## ఆరాధన మహోత్సవాలకు కర్నాటక హోంమంత్రి, కన్నడ నటుడు శివరాజ్ కుమార్ కు ఆహ్వానం



మంత్రాలయం, జూలై 25,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 354వ సప్త ఆరాధన మహోత్సవాలు సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆదేశాల మేరకు కర్నాటక రాష్ట్ర హోం మంత్రి పరమేశ్వర్ , కన్నడ ప్రముఖ సినీ నటుడు శివరాజ్ కుమార్ లకు శుక్రవారం మఠం సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆగస్టు 8 నుంచి ప్రారంభం కానున్న శ్రీ రాఘవేంద్ర స్వామి సప్త ఆరాధన ఉత్సవాలకు హాజరై స్వామి వారి కృప కటాక్షం పొందగలరని కోరారు.

## కర్నూలు జిల్లా అధికారులకు ఆరాధన ఆహ్వానం





మంత్రాలయం,జూలై25,(శ్రీచక్ర):ప్రసిద్ధపుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 354 వ సప్త ఆరాధన మహోత్సవాలు సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్‌కలెక్టర్, డీఆర్వో, డీజీపీ లకు శుక్రవారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆగస్టు 8 నుంచి ప్రారంభం కానున్న శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలకు హాజరై స్వామి వారి కృప కటాక్షం పొందాలని కోరారు.


# స్థాయి సంఘ అభ్యర్థుల నామినేషన్లు పరిశీలించారు



కర్నూలు, జూలై 25(శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్లు వేసిన అభ్యర్థుల నామినేషన్ల పత్రాల పరిశీలన ప్రక్రియ శుక్రవారం నిర్వహించారు. నగరపాలక కార్యాల యంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అధ్యక్షతన అభ్యర్థుల సమక్షంలో పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, సక్రమంగా ఉండటంతో అన్నింటినీ ఆమోదించినట్లు అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమం లో మేనేజర్ చిన్నరాముడు, సినియర్ అసిస్టెంట్ జిఎం శ్రీకాంత్, అభ్యర్థులు నారాయణ రెడ్డి, షేక్ అహ్మద్, కార్పొరేటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# భాగవతం అమృత భాండం

## డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే
## నందికుంటలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





ఆత్మకూరు, జూలై 25 (శ్రీచక్ర): భాగవతం మనిషికి అమృతత్వాన్ని ప్రసాదించే ఒక అమృత భాండమని, జీవితాన్ని ఎలా ఆనందమయంగా మలుచుకోవాలో నేర్పుతుందని, సృష్టిలోని అన్ని విషయాలు భాగవతం చదవడం వలన, వినడం వలన తెలుసుకోవచ్చునని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం, నందికుంట గ్రామంలోని పురాతన నందీశ్వరాలయం నందు గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలానంతరం జరిగిన ధార్మిక సభలో వారు ప్రసంగించారు. గత మూడు రోజులపాటు ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తి రాజదాసు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. అర్చకులు బాణాల లక్ష్మీనారాయణాచార్యులు మాతృమూర్తులందరితో గోపూజ, కుంకుమార్చన చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైరెడ్డి నిత్యలక్ష్మి, నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు టి.మధుసూదన రెడ్డి, స్థానిక భజన బృందం సభ్యులు నారాయణ, శివన్న, పుల్లయ్య, దత్తు శివన్న, మహేష్, ప్రవీణ్, హేమంత్ సాయి, బాణ రామిరెడ్డితో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు. ప్రతిరోజు కార్యక్రమాల ప్రారంభానికి ముందుగా గ్రామంలో హరినామ సంకీర్తన నిర్వహించారు.

# పట్టుదలతో సాధన చేసి రాణించండి : కర్నూలు మేయర్ బి వై రామయ్య

కర్నూలు స్పోర్ట్స్, జూలై 25 (శ్రీచక్ర) :విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలంటే పట్టుదలతో సాధన చేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ బీవై రామయ్య అన్నారు. జిల్లా స్థాయి ఫ్లోర్ బాల్ ఎంపిక పోటీలను శుక్రవారం అవుట్ డోర్ స్టేడియంలో ఆయన కార్పొరేటర్లు లక్ష్మీకాంత్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నూతన క్రీడల ద్వారాఅవకాశాలు మెండుగా ఉంటాయని తద్వారా వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు. తల్లిదండ్రుల తోపాటు క్రీడారంగంలో విద్యార్థులను ప్రోత్సహించడంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. అనంతరం కార్పొరేటర్లు లక్ష్మీకాంత్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో ప్రతిరోజు సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి డాక్టర్ రుద్ర రెడ్డి, చిన్న సుంకన్న, జిల్లా ఫ్లోర్ బాల్ సంఘం కార్యదర్శి ఈశ్వర్ నాయుడు, జిల్లా యోగ సంఘం ఉపాధ్యక్షుడు సాయికృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవి, తిరుమణి తదితరులు పాల్గొన్నారు.



# పైప్‌లైన్ మరమత్తు పనులు దిగ్విజయంగా పూర్తి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**యథావిధిగా అదే వేళల్లో తాగునీటి సరఫరా**
**ఆలస్యమయ్యే ప్రాంతాలకు ట్యాంకర్లతో సరఫరా**
**పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూం ఏర్పాటు**
**ప్రజల సంయమనానికి, సహకారానికి ధన్యవాదాలు**





కర్నూలు, జూలై 25(శ్రీచక్ర): నగరానికి తాగునీరు అందించే వ్యవస్థలో ప్రధాన పైప్‌లైన్‌కు ఏర్పడిన లీకేజీలకు మరమ్మత్తు పనులను శుక్రవారం మధ్యాహ్నాం విజయవంతం పూర్తి చేసినట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వపాథ్ తెలిపారు. మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి అశోక్ నగర్ పంప్‌హౌస్‌కు ముడినీరు అందించే 1200 ఎంఎం ప్రధాన పైప్‌లైన్, లీకేజీల కారణంగా గత మూడు రోజులుగా నగర వ్యాప్తంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, దాదాపు రెండున్నర దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన గ్రావిటీ పైప్‌లైన్ కోసం సుమారు 60 మందితో జాతీయ రహదారిపై దాదాపు 130 అడుగుల వెడల్పులో, 20 అడుగుల లోతులో లీకేజీల కోసం తవ్వడం జరిగిందని తెలిపారు. గత మంగళవారం నుండి ప్రారంభమైన పనులు, లీకేజీలను గుర్తించేందుకు నగరపాలక సిబ్బంది, హైదరాబాద్‌కు చెందిన అనుభవజ్ఞులైన నిపుణుల సహాయంతో రాత్రింబవళ్లు నిర్విరామంగా బాగా శ్రమించారని కొనియాడారు. రెండు రోజుల్లో పనులు పూర్తి అవుతాయని తొలుత భావించగా, అనుహ్యంగా 5 లీకేజీలు బయట పడటం కారణంగా, వాటిని మరమ్మత్తులు చేయడానికి అనేక ఆటంకాలు ఏర్పడటంతో కొంత ఆలస్యంగా శుక్రవారం మధ్యాహ్నానికి పనులు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. శుక్రవారం సాయంత్రం నుండి యథావిధిగా తాగునీటిని సరఫరా చేస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. మునుపటి వేళల్లోనే ప్రజలకు తాగునీటి సరఫరా చేస్తున్నామని, సరఫరా ఆలస్యమవుతున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నామని కమిషనర్ తెలిపారు. దీని కోసం నగరపాలక కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేశామన్నారు. గత మూడు రోజులుగా సంయనం పాటించి, నగరపాలక సంస్థకు సహకరించిన ప్రతి పౌరుడుకి, ప్రజాప్రతినిధులకు, జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టిన జాతీయ రహదారుల అధికారులకు కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాత్రింబవళ్లు శ్రమించి పనులను విజయవంతంగా చేయడానికి కృషి చేసిన ఇంజనీరింగ్ విభాగ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ అభినందనలు తెలిపారు. కాగా సంతోష్ నగర్ వద్ద పూర్తైన మరమ్మత్తు పనులను శుక్రవారం మేయర్ బి.వై. రామయ్య పరిశీలించారు. నగరపాలక కంట్రోల్ రూంను అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు పరిశీలించారు.

# న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి - ఐఏఎల్ డిమాండ్







కర్నూల్ లీగల్, జులై 25 (శ్రీ చక్ర ): దేశవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులను నియంత్రించేందుకు రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ రవి గువెరా, భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్ ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంగనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికాంత్ ప్రసాద్, కోశాధికారి పి.దస్తగిరిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలోని కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం కార్యాలయం ఎదుట భారత న్యాయవాదుల సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ రూ. 6 లక్షల నుంచి రూ.10 లక్షల రూపాయలకు పెంచాలని బార్ కౌన్సిల్ ను డిమాండ్ చేశారు. ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ రూ.4 లక్షల రూపాయల నుంచి రూ.10 లక్షల రూపాయల వరకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. న్యాయవాదులకు హెల్త్ కార్డ్స్, జూనియర్ న్యాయవాదులకు స్టైఫెండ్ రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచి ప్రతి నెల జూనియర్ న్యాయవాదులకు ఇవ్వాలని, అదేవిధంగా న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు జి. శ్రీనివాసులు, సాయి వీరు, టిప్పు సుల్తాన్, రాజేష్, ఆలీ భాష, జగదీష్, పాపారావుతదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం -ఆత్మహత్యలను అరికడుదాం

## వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలు విద్యార్థులకు బహుమతులు







కుబీర్ , జూలై 25(శ్రీచక్ర): కుబీర్ మండలంలోని పార్డి-బి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో మాట్లాడుతూ సిగరెట్, గంజాయి, గుట్కా, ఆల్కహాల్ వంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని, యువత మత్తు పదార్థంతో జీవితం- చిత్తు చేసుకోవద్దని, ఈ వ్యసనాలతో గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, పాడైపోయి పలు అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని సూచించారు. మనకు ఏదైనా ప్రమాదం జరిగితే, తల్లిదండ్రులు తట్టుకోలేరని పేర్కొన్నారు. సమాజంలో కూడా వ్యసనాలపై మార్పు రావాలనే ఉద్దేశంతో విద్యార్థులతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. " మత్తుకు యువత జీవితం-చిత్తు కావద్దు "అనే అంశంపై వ్యాసరచన , చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి తరపున అందజేశారు. నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ సామాజిక సేవకులు లక్ష్మణరావు పటేల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, " తల్లిదండ్రుల మీద దయలేని పుట్టనేమి వాడు గిట్టనేమి " అంటూ చక్కని పద్యాలతో విద్యార్థులకు హితవు పలికారు. కుబీర్ మండల వైస్ చైర్మన్ గాంధారి సాయినాథ్ విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మంచి స్నేహితులతో కలిసి ఉండాలని, పదవ తరగతిలో ఉత్తమ ఫలితం సాధించిన విద్యార్థికి 1116 రూపాయలు బహుమతిగా ఇస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ రవీందర్, ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, రాజేశ్వర్, పోశెట్టి, శ్రీమతి కవిత పలువురు గ్రామస్తులు ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# మహిళలు ,పిల్లల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాం

**నేర నివారణే ప్రథమ లక్ష్యం**
**సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి**
**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, జూలై 25(శ్రీచక్ర): మహిళలు,పిల్లల భద్రత పై కర్నూలు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ముఖ్య అతిథి గా హజరయ్యారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూఈ రోజు కర్నూలు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మహిళలు, చిన్న పిల్లల పై జరిగే నేరాలను అరికట్టేందుకు మహిళా సంక్షేమం, భద్రత, మహిళా సాధికారత అనే అంశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శక్తి యాప్ , శక్తి వాట్సప్ సేవలు, శక్తి టీం పై విద్యార్థినులకు అవగాహన కల్పిసున్నామన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్నెట్, మొబైల్ డేటా వచ్చాక మహిళలు, యువతి,పిల్లలు టార్గెట్ చేసుకొని నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. మహిళా భద్రత కు పటిష్టమైన చట్టాలు, శక్తి టీం, శక్తి యాప్ లాంటివి ఉన్నాయని వీటిపై అందరూ అవగాహన పెంచుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉందని ప్రతి ఒక్కరు భాద్యతగా ఉండాలన్నారు. 24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. శక్తి వాట్సాప్ 7993485111 , డయల్ 100, డయల్ 112 , కర్నూలు శక్తి వాట్సాప్ 7777877700, చైల్డ్ మ్యారెజెస్ 1098, సైబర్ క్రైమ్ 1930 ల పై అవగాహన చేస్తున్నామన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం తమ ఫోన్ లలో సేవ్ చేసుకోవాలన్నారు. ఎవరైనా ఈవ్ టీజింగ్ పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈవ్ టీజింగ్ కు పాల్పడిన ఆకతాయిలకు కౌన్సిలింగ్ తో పాటు కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో ఒక రోజు లో ఒక కళాశాల, పాఠశాలలల్లో మహిళల భద్రత పై, సైబర్ నేరాల బారిన పడకూడదని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశిస్తున్నామన్నారు. కర్నూలు డిఎస్పీ మాట్లాడుతూ చదువుకున్న విద్యార్దినులు, మహిళలు ట్రాప్ అవుతున్నారన్నారు. అప్రత్తంగా ఉంటూ సమాజానికి అవగాహన కల్పించాలన్నారు. మహిళా పియస్ డిఎస్పీ మాట్లాడుతూ సోషల్ మీడియా పట్ల విద్యార్దినులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకు, ఉజ్వల భవిష్యత్తుకు మాత్రమే సోషల్ మిడియా ను వినియోగించాలన్నారు. అనంతరం విద్యార్దినులు అడిగిన సందేహాలను జిల్లా ఎస్పీ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల డీన్. డా. దేవకి దేవి, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, మహిళా పియస్ డిఎస్పీ శ్రీనివాసాచారి, సిఐలు అబ్దుల్ గౌస్, శ్రీధర్ , విజయలక్ష్మి ,ఎస్సైలు , శక్తి టీం, పోలీసు సిబ్బంది, కళాశాల మహిళా విద్యార్దినులు పాల్గొన్నారు.



## విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదిక సద్వినియోగం చేసుకోండి



జీలుగుమిల్లి, జూన్ 25 (శ్రీ చక్ర)ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానమును విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని సీజీఆర్ఎఫ్. చైర్ పర్సన్ (విశ్రాంతి జిల్లా న్యాయమూర్తి) డాక్టర్ బి.సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం జీలుగుమిల్లిలోనే విద్యుత్తు ఉప కేంద్రం వద్ద విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసి విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ డాక్టర్ బి సత్యనారాయణ మాట్లాడుతూ స్థానికంగా విద్యుత్ సమస్యలు ఉన్నప్పుడు సంబంధిత శాఖ అధికారులు స్పందించని పక్షంలో సీజిఆర్ఎఫ్ న్యాయస్థానానికి ఫోన్ ద్వారా, వాట్సాప్, ఈమెయిల్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1 9 1 2 కు సమాచారం ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అలా స్వీకరించిన ఫిర్యాదును న్యాయస్థానంలో 60 రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. న్యాయస్థానం ఆదేశించిన సమస్యలపై సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోతే విద్యుత్ శాఖ అధికారుల నుంచి పరిహారం వినియోగదారుడికి చెల్లించేందుకు ఉత్తర్వులు ఇవ్వడంతోపాటు పరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు సీజీఆర్ఎఫ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ పరిధిలో 11 జిల్లాల్లో న్యాయస్థానం పని చేస్తుందని, ఆయా జిల్లాల్లో తాము ఈ ఏడాదిలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదికలలో 710 కేసులు నమోదు కాగా వాటిలో 111 కేసులకు రూ.14, 59,950 లక్షలు విద్యుత్ శాఖ అధికారుల నుంచి విద్యుత్ వినియోగదారులకు నష్టపరిహారంగా చెల్లించినట్లు తెలిపారు. జీలుగుమిల్లిలో ఏర్పాటుచేసిన పరిష్కార వేదికలో 9 మంది ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. తాము స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధానమంత్రి సూర్యగర్ పథకంపైన, సి జి ఆర్ ఎఫ్ పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి జి ఆర్ ఎఫ్ సభ్యులు ఎస్ సుబ్బారావు, ఎస్ రాజబాబు, ఎన్ మురళీకృష్ణ, జంగారెడ్డిగూడెం ఏ డి ఈ. కే రమేష్ బాబు, జీలుగుమిల్లి ఏఈ కె నాగశేషుడు, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్బర్ బాషా కు రూ.75 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పిచ్చాటూరు,జూలై 25(శ్రీచక్ర):బాధిత కుటుంబాలను అన్నీ విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.శుక్రవారం నాగలాపురంలో అక్బర్ బాషా అనే బాదుతునికి రూ.75 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే కోనేటి అదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగలాపురం మండలం టీ పీ కోట గ్రామానికి చెందిన అక్బర్ బాషా తీవ్ర అనారోగ్యంతో బాధపడి చికిత్స అనంతరం కోలుకున్నాడన్నారు.తన చికిత్స కోసం అప్పులు చేసిన అక్బర్ బాషా తనను ఆశ్రయించి ఆదుకోవాలని కోరారన్నారు.వెంటనే బాధితుని ఆసుపత్రి ఖర్చులతో కూడిన బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయగా తక్షణం మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు.తన అభ్యర్థన మేరకు అక్బర్ బాషా వైద్యానికి అయిన ఖర్చుల మొత్తం రూ.75 వేలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి,ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంధ క్రీడాకారునికి ప్రోత్సాహం అందించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

## అంధ క్రీడాకారునికి సాయం అందించిన డాక్టర్ రమేష్ నాథ్

తిరుపతి, జూలై 25(శ్రీచక్ర)భారతదేశం గర్వించదగిన రీతిలో అంధ క్రీడాకారుడు ముప్పాళ్ళ శేషగిరి ఇటీవల జరిగిన జాతీయ స్థాయి గోల్బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చూపి సెప్టెంబర్ ఒకటి 2025న ఈజిప్టు దేశంలోని అలెగ్జాండ్రియా లో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఎన్నికలుగా విదేశాలకు వెళ్లి క్రీడా పోటీలలో పాల్గొనడానికి శేషగిరి కి ఆర్థికంగా సాయమందించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ని ఆంధ్రప్రదేశ్ అందులకు క్రీడా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంచల నరసయ్య అభ్యర్థించగా ఈ విషయం రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల దృష్టికి రాగా వెంటనే స్పందించిన రమేష్ నాథ్ భారత దేశ జెండా అంతర్జాతీయ విని వీధులలో రెపరెపలాడడం మన దేశానికి గర్వకారణం అని ప్రత్యేక ప్రతిభావంతుడైన శేషగిరిని అభినందించి ప్రోత్సహించడం దేశభక్తునిగా నాకు గర్వంగా ఉందని సాయం అందిస్తానని ముందుకొచ్చి కలెక్టర్ చేతుల మీదుగా ఒక లక్ష రూపాయలు చెక్కునందించి శుభాకాంక్షలు తెలియజేశారు



# పేదలకు సౌకర్యవంతమైన వాతావరణంలో మెరుగైన వైద్యం అందించాలి

**ఆకివీడు సిహెచ్సీకి ఇంకా అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలి..**
**నిధులు కొరత లేదు.. నూరు శాతం మౌలిక వసతుల కల్పనకు సిద్ధంగా ఉన్నాం..**
**పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో రాజీలేదు..**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**





భీమవరం/ ఆకివీడు జూలై 25 శ్రీ చక్ర శుక్రవారం ఆకువీడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందర్శించి ఆసుపత్రి మౌలిక వసతుల విస్తరణ పై సంబంధిత వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పేదలు అనారోగ్యం పాలైతే ప్రైవేట్ హాస్పటల్ ను ఆశ్రయించి ఆర్థికంగా మరింత పేదలుగా మారుతున్నారన్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఆకివీడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రైవేటు హాస్పిటల్స్ కు దీటుగా అన్ని వైద్య సౌకర్యాలనుఏర్పాటుచేయడం జరిగిందని,ఇంకాఏదైనాఅవసరంఉంటే వెంట నే ప్రతిపాదనలను పంపాలనిసూచించారు.ఈ సందర్భంలో ఓపి పెరిగినందుకు వైద్యులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇప్పటికే డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసుకున్నామని, ఈరోజుఎక్సరేసెంటర్‌ను, నిరంతర విద్యుత్ సరఫరా కోసం జనరేటర్ ను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఆసుపత్రి వాతావరణం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంతోపాటు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్యులు పనిచేయాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి ఈ హాస్పిటల్ డయాలసిస్ కేంద్రానికి ఆరోగ్యశ్రీ అనుసంధానానికి అనుమతులకు ప్రయత్నిస్తున్నారని, రానున్న కొద్ది రోజుల్లో అనుమతులు మంజూరు అవుతాయని, ఈ లోపుగా అవసరమైన కొత్త వార్డును, సౌకర్యాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. హాస్పిటల్ కి సంబంధించి ఏ అవసరం ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ పి.సూర్యనారాయణ, హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ డి.భువన, హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ బిలాల్, హాస్పిటల్ డాక్టర్లు డాక్టర్ సిహెచ్.ఆదిలక్ష్మి, డాక్టర్ గణేష్, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను డివిజన్ అధికారులు స్వయంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలి"

**ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి": జిల్లా కలెక్టర్, కమిటీ చైర్‌పర్సన్ డా.ఎస్. వెంకటేశ్వర్**




తిరుపతి,జూలై 25(శ్రీచక్ర):జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను డివిజన్ అధికారులు స్వయంగా తనిఖీ చేసి తక్షణమే పరిష్కరించాలని,అలాగే అట్రాసిటీ కేసులను వేగంగా పరిష్కరించాలంటూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్‌పర్సన్ డా.ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ లోని విసీ హాల్‌లో,ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న దౌర్జన్యాలపై,అలాగే గత సమావేశంలో చర్చించిన అంశాల పరిష్కార స్థితిని సమీక్షించేందుకు,2025 ఏడాది రెండవ త్రైమాసిక జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశానికి డిఆర్ఓ నరసింహులు,సత్యవేడు మరియు సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు ఆదిమూలం,నెలవల విజయశ్రీ,ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై ఆయా శాఖల సమాధానాలను పరిశీలించిన అనంతరం,జాప్యం జరిగిన అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులు త్వరితంగా పరిష్కారమయ్యేలా పోలీస్ శాఖ కృషి చేయాలని కోరారు.ఎస్సీ,ఎస్టీ వర్గాల ఇళ్లకు సంబంధించి పట్టాలు మంజూరు చేయాలంటూ కమిటీ సభ్యులు వినతిపెట్టగా,కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.సరైన డాక్యుమెంట్లు ఉంటే తప్పకుండా పట్టాలు జారీ చేస్తామని తెలిపారు.అదేవిధంగా కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,అలాగే ప్రత్యేకంగా ఎస్సీ,ఎస్టీ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని వినతులు వచ్చాయి.దీనిపై కలెక్టర్ సమ్మతిస్తూ త్వరలో ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా,ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన నర్సింగ్ డిగ్రీ / జీఎనఎం కోర్స్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థుల కోసం సాంఘికసంక్షేమ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో జరగబోయే ఉచిత జర్మన్ లాంగ్వేజ్ శిక్షణ మరియు జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కలిగించే కార్యక్రమం పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి,గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా,సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి,జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి,డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్,జిల్లా అధికారులు,డీవీఎంసి సభ్యులు పార్వతయ్య,సయ్యద్ తాజుద్దీన్, పెంచలయ్య,సరస్వతమ్మ,వాళముని, డివిజనల్ సభ్యులు గుత్తి త్యాగరాజు,పూర్వపు సభ్యులు దాసరి వెంకటేశ్వర్లు,సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ దోపిడీకి చెక్ పెట్టే వినియోగదారుల హక్కుల బిల్లు

## పలు సవరణలు సూచిస్తూ వైసిపి ఎంపి ప్రైవేటు మెంబరు బిల్లు



తిరుపతి,జూలై 25(శ్రీచక్ర)డిజిటల్ యుగంలో వస్తున్న కొత్త సవాళ్లను, అన్యాయమైన వ్యాపార పద్ధతులను ఎదుర్కొనేందుకు 2019 నాటి వినియోగదారుల రక్షణ చట్టాన్ని మరింత బలోపేతం చేసేందుకు పలు సవరణలు సూచిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి లోక్ సభలో ప్రైవేటు మెంబరు బిల్లు ప్రవేశ పెట్టారు.ఈ చట్టంలోని సెక్షన్ 2కి పలు సవరణలు చేయడం ద్వారా "అన్యాయమైన వ్యాపార పద్ధతులు" అనే నిర్వచనంలో కొత్త అంశాలను చేరుస్తుంది అని తెలిపారు. ముఖ్యమైన షరతులు, నిబంధనలు లేదా చెల్లించాల్సిన రుసుములను దాచిపెట్టడం, వ్యాపారం చేసేటప్పుడు, దానితో సంబంధం ఉన్న ముఖ్యమైన షరతులు, నిబంధనలు లేదా రుసుములను స్పష్టంగా చెప్పకపోవడం, డిమాండ్ బట్టి ధరలు మారడం, సర్‌ఛార్జ్ లాంటివి, వ్యక్తులను బట్టి ధరలు మారడం, వంటి వాటి గురించి చెప్పకపోవడం, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో, ఇ-కామర్స్‌లో సైట్లలో ధరలు, షరతులు స్పష్టంగా ఉండకపోవడం దీనివల్ల వినియోగదారులు మోసపోకుండా కాపాడటానికి ఈ సవరణ అవసరమని చెప్పారు.కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ ఇప్పుడు మార్కెటింగ్, అమ్మకాల్లో ఎక్కువగా వాడుతున్నారని అందువలన వినియోగదారుల నిర్ణయాలను అనవసరంగా ప్రభావితం చేసి, వారికి ఉన్న ఎంపికలను తగ్గించవచ్చని తెలిపారు. ఇలాంటి వాటి నుంచి వినియోగదారులను రక్షించడానికి ఈ సవరణ సహాయపడుతుందని తెలిపారు.సబ్‌స్క్రిప్షన్‌లను రద్దు చేయడానికి, వస్తువులను తిరిగి ఇవ్వడానికి లేదా సేవలను వదులుకోవడానికి వినియోగదారులకు అనవసరమైన, సంక్లిష్టమైన అడ్డంకులను సృష్టిస్తున్నారని తెలిపారు. డిజిటల్ సబ్‌స్క్రిప్షన్‌లు, ఆన్‌లైన్ కొనుగోళ్లలో ఈ సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. అందువలన సేవలను రద్దు చేయడం లేదా వస్తువులను తిరిగి ఇవ్వడం చాలా కష్టంగా మారుతోందని. వినియోగదారుల వ్యవహారాల శాఖ డేటా ప్రకారం, ఇ-కామర్స్ కంపెనీలపై లక్షల కొద్దీ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటిలో చాలా వరకు సేవలో లోపాలు, తప్పుడు లేదా పాడైన ఉత్పత్తులు, డబ్బు తిరిగి రాకపోవడం, డెలివరీ ఆలస్యం వంటివి ఉన్నాయని ఈ సమస్యలను పరిష్కరించడానికి ఈ సవరణ అవసరమని పేర్కొన్నారు.ఈ సవరణల ఆవశ్యకత గురించి తిరుపతి ఎంపి గురుమూర్తి వివరిస్తూ 2019 నాటి వినియోగదారుల రక్షణ చట్టం మంచిదే అయినా, డిజిటల్ టెక్నాలజీలు, ఇ-కామర్స్ వేగంగా అభివృద్ధి చెందడం వల్ల కొత్త సమస్యలు వస్తున్నాయన్నారు. భారతదేశంలో 2020 నాటికి 692 మిలియన్ల ఇంటర్నెట్ వినియోగదారులు ఉండగా, 2025 నాటికి ఈ సంఖ్య 900 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా అని అన్నారు. ఈ పెరుగుదల వినియోగదారుల రక్షణ చట్టాన్ని అప్‌డేట్ చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోందని తెలిపారు. ఈ సవరణలు డిజిటల్ యుగంలో న్యాయమైన వ్యాపార పద్ధతులను నిర్ధారించడానికి ఒక ముందడుగు అని అన్నారు. "అన్యాయమైన వ్యాపార పద్ధతులు" అనే నిర్వచనాన్ని విస్తరించడం ద్వారా, మరింత పారదర్శకమైన, నైతికమైన, వినియోగదారులకు అనుకూలమైన డిజిటల్ మార్కెట్‌ను సృష్టించాలని ఈ బిల్లు లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇది వినియోగదారుల హక్కులను కాపాడటమే కాకుండా, డిజిటల్ వాణిజ్యంపై నమ్మకాన్ని పెంచి, భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

## శ్రీరామ్ గురుస్వామి, ఉలవకాయల ప్రసాద్ ఆధ్వర్యంలో...,

## కేశవరంలో సచివాలయం ఉద్యోగుల వీడ్కోలు సమావేశం

కోట జూలై 25 (శ్రీ చక్ర) : కోట మండలం కేశవరం సచివాలయంలో 2020-2025 లో పనిచేసిన సిబ్బందికి వీడ్కోలు పలుకుతూ వారి సేవలకు గుర్తుగా శుక్రవారం సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గతంలో పనిచేసి,సాధారణ బదిలీలలో భాగంగా వివిధ సచివాలయాలకు బదిలీపై వెళ్లిన లోహిత్ కుమార్ పంచాయతీ కార్యదర్శి-కేశవరం,సురేష్ పంచాయతీ కార్యదర్శి-మద్దాలి , మొహిసిన్ వి ఆర్ ఓ,శ్రీనివాస్ (డిజిటల్ అసిస్టెంట్), సుకన్య ( అనిమల్ హస్బెండరి), అనిల్ (వెల్ఫేర్ అసిస్టెంట్), శ్రీమతి షర్మిల (మహిళ పోలీస్),మహేష్ (అగ్రికల్చర్ అసిస్టెంట్), సుబ్రహ్మణ్యం (సచివాలయ సర్వేయర్) మొదలైన వారి సేవలను కొనియాడుతూ,,వారు చేసిన సేవలు, జరిగిన మంచి-చెడులను, మరువలేనివని-మరుపురాని సంఘటనలను జ్ఞప్తికి తెచ్చుకోవడం జరిగింది.మీరు ఎక్కడున్నా...భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని,, సేవా తత్పరతతో పనిచేయాలని,,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,, వక్తలు కేశవరం సర్పంచ్ కృష్ణస్వాతి, కేశవరం పంచాయతీ సెక్రటరీఅల్లాబాషా , వి ఆర్ ఓ పోలయ్య, నాయకులు గురుస్వామి,చిట్టేడు సొసైటీ మాజీ అధ్యక్షులు ఉలవకాయల.ప్రసాద్ , ఉపసర్పంచ్ సుబ్బయ్య,మాజీ సొసైటీ మెంబర్ శ్రీనివాస్ కోరడమైనది.అదేవిదంగా నూతనంగా బదిలీపై కేశవరం సచివాలయకు వచ్చిన సిబ్బందిని కూడా సాధారంగా ఆహ్వానం తెలుపుతూ వారిని కూడా సన్మానించడం జరిగింది.



## దోమల నిర్మూలనకు డ్రైడే పాటించాలి

నంద్యాల, జూలై 25-: దోమల నిర్మూలనకు ప్రతి శుక్రవారంవిధిగా డ్రైడేని పాటించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. పట్టణంలో శుక్రవారం దోమల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.కమిషనర్మాట్లాడుతూదోమలలార్వాను నిర్మూలించేందుకుప్రజలు తప్పనిసరిగా ప్రతి శుక్రవారం శు భ్రతాదినం (డ్రై డే)గాపాటించాలని సూచించారు. పట్టణంలో పలు వార్డుల్లో అవగాహన కార్యక్రమాలు ఏఎన్ఎంలు.ఆశా వర్కర్ల నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. లార్వా ఉత్పత్తికికారణమయ్యేవాడకపునీరు,నిల్వనీట ి నిఎప్పటికప్పుడు పారబోయడం తోపా' పాత్రలు, టైర్లు, కొబ్బరిబొండాలు, పూలతొట్లు, పనికిరానిసా లేకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ మురళీధర్. ఇన్ శివ ప్రసాద్ రెడ్డి. కౌన్సిలర్లు సచివాలయ హెల్త్ సెక్రటరీలు ఉన్నారు.



# ఏవరైనా లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు

### అవసరమైతే సెంటర్లను సీజ్ చేయడం జరుగుతుంది

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి గీతాబాయి





భీమవరం/ తాడేపల్లిగూడెం తణుకు/ జూలై 25.( శ్రీ చక్ర)పశ్చిమగోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి గీతాబాయి పలు ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది . దీనిలో భాగంగా తాడేపల్లిగూడెంలోని రవి మాధవ్ నర్సింగ్ హోమ్, విజయ హాస్పిటల్, ముళ్లపూడి వెంకటరమణ మెమెరియల్ హాస్పిటల్, తణుకు పట్టణంలోని ముళ్ళపూడి కార్డియో వాసుక్యూలర్ సెంటర్, యునైటెడ్ డయాగ్నస్టిక్ సెంటర్, శ్రీ తేజ హాస్పిటల్ తనిఖీలు నిర్వహించి ఏపీ ఎంసీఏ చట్ట పరిధిలో ఆసుపత్రులు నిబంధనలు పాటించుచున్నది లేనిది ఆయా ఆసుపత్రులు రికార్డులు పరిశీలించడం జరిగినది. అదేవిధంగా పి సి పి ఎన్ డి టి చట్ట పరిధిలో స్కానింగ్ సెంటర్ల నిర్వహణ పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగినది. ఏవరైనా లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ సెంటర్లను సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

## రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పశ్చిమ లో పర్యటన

భీమవరం జూలై 25 శ్రీచక్ర.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖామంత్రి నేడు(జూలై 26) అనగాని సత్యప్రసాద్ జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా సమాచార శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ జూలై 26 శనివారం ఉదయం 9.00 గం.లకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దిండి రిసార్ట్స్ నుండి బయలుదేరి ఉ .9.30 గంటలకు మొగల్తూరు మండలం కాళీపట్నం (వెస్ట్) చేరుకొని ఉ 11.30 వరకు స్థానిక శాసనసభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. 11:30 గంటలకు కాళీపట్నం నుండి బయలుదేరి 11:45 గంటలకు నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. మ.12.30 గంటలకు నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి బయలుదేరి మ.1.30 గంటలకు ఆచంట చేరుకుని సాయంత్రం 5.00 గంటల వరకు స్థానిక శాసనసభ్యులు ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు. సాయంత్రం 5.00 గంటలకు ఆచంట నుండి బయలుదేరి విశాఖపట్నం వెళ్లనున్నట్లు జిల్లా సమాచార శాఖ ఆ ప్రకటనలో తెలిపింది

## అర్ధ రాత్రి సమయంలో తప్పిపోయిన బాలుడి మిస్సింగ్ కేసును మూడు గంటల వ్యవధిలో చేధించిన పశ్చిమగోదావరి జిల్లా పోలీసులు

×సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా బాలుడ్ని గుర్తించి, క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించిన పెంటపాడు పోలీసులు.. భీమవరం జూలై 25 శ్రీ చక్రఅర్ధ రాత్రి సమయంలో తప్పిపోయిన బాలుడి మిస్సింగ్ కేసును మూడు గంటల వ్యవధిలో పశ్చిమగోదావరి జిల్లా పోలీసులు. చేయించారు.సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా బాలుడ్ని గుర్తించి, క్షేమంగా వారి తల్లిదండ్రులకు పెంటపాడు పోలీసులు.. అప్పగించారు ఈ కేసు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఫిర్యాదుదారుని వివరములు:ఈదరాడ కామేశ్వరరావు తండ్రి: సుబ్బారావు, వయసు: 30 సంవత్సరాలు, కులం: విశ్వ-బ్రాహ్మణ్, రాచర్ల గ్రామం, పెంటపాడు మండలం.కేసు దర్యాప్తు వివరములు:ఈదరాడ కామేశ్వరరావు అనే వ్యక్తి తమ చెల్లెలు కనిపించడం లేదని ఫిర్యాదు చేసేందుకు జూలై 25, 2025న తెల్లవారుజామున సుమారు 2:30 గంటలకు తన తల్లి, ఇద్దరు మేనల్లుళ్లతో కలిసి పెంటపాడు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న రోడ్డులో కారు పార్క్ చేసి, అందులో 4 సంవత్సరాల మేనల్లుడిని నిద్రపుచ్చి కారును లాక్ చేసి, మిగిలిన వారు ఫిర్యాదు చేయడానికి వెళ్లారు.ఫిర్యాదు అనంతరం తిరిగి కారు వద్దకు రాగా, కారులో బాలుడు కనిపించలేదు. వెంటనే వారు తిరిగి పోలీస్ స్టేషన్‌కు వచ్చి బాలుడు తప్పిపోయినట్లు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పెంటపాడు పోలీసులు క్రైమ్ నెంబర్ : 116/2025 కింద బాలుడి మిస్సింగ్ కేసు నమోదు చేశారు.కేసు సున్నితత్వం దృష్ట్యా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , స్వీయ పర్యవేక్షణలో తాడేపల్లిగూడెం డిఎస్పి డి.విశ్వనాథ్ నేతృత్వంలో తాడేపల్లిగూడెం రూరల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఆది ప్రసాద్ అధ్వర్యంలో, పెంటపాడు ఎస్సై కె.సిహెచ్.స్వామి శ్రీ వారి సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి, సీసీ కెమెరా ఫుటేజీల ఆధారంగా విస్తృతంగా గాలించి, కేవలం మూడు గంటల స్వల్ప వ్యవధిలోనే బాలుడిని గుర్తించి సురక్షితంగా ఫిర్యాదికి అప్పగించారు.మిస్సింగ్ కేసును అతి స్వల్ప కాలంలో ఛేదించేందుకు విశేష కృషి చేసిన తాడేపల్లిగూడెం డిఎస్పి డి.విశ్వనాథ్, తాడేపల్లిగూడెం రూరల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఆది ప్రసాద్ పెంటపాడు ఎస్సై కె.సిహెచ్.స్వామి సిబ్బందిని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ప్రత్యేకంగా అభినందించారు



# సర్పంచ్ నుండి రాష్ట్రపతి వరకు నీలం సంజీవరెడ్డి సేవలు నేటి తరానికి మార్గదర్శకాలు.డాక్టర్ నీలం సంజీవ రెడ్డి నైతిక నాయకత్వం మరియు దార్శనిక అభివృద్ధికి ప్రతిబింబం - ప్రొఫెసర్ వై. వెంకట రామి రెడ్డి అభిభాషణ



తిరుపతి,జూలై 25(శ్రీచక్ర): డాక్టర్ నీలం సంజీవ రెడ్డి నిజాయితీ,సమగ్రత మరియు ప్రజా సేవ పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధత భారతదేశంలోని ప్రస్తుత మరియు భవిష్యత్ తరాలకు ఒక మార్గదర్శిగా పనిచేస్తుందని, సమకాలీన పాలన యొక్క సంక్లిష్టతలను మనం బేరీజు వేసుకున్నప్పుడు, ఆయన వారసత్వం నుండి ప్రేరణ పొంది, నైతిక నాయకత్వం మరియు దార్శనిక అభివృద్ధి పట్ల ఆయన అంకితభావాన్ని అనుకరించడానికి కృషి చేయాలని ప్రొఫెసర్ వై. వెంకట రామి రెడ్డి అభిప్రాయపడ్డారు.తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం లోని రాజనీతి మరియు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం సహకారంతో,భారత గ్రామీణ అధ్యయనం మరియు పరిశోధన అకాడమీ (అగ్రశ్రీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ నీలం సంజీవ రెడ్డి స్మారక ఉపన్యాసంలో ప్రొఫెసర్ వెంకట రామి రెడ్డి మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రిగా వ్యవసాయ స్వభావాన్ని అర్థం చేసుకున్న డాక్టర్ నీలం సంజీవ రెడ్డి గ్రామీణాభివృద్ధి మరియు వ్యవసాయ పురోగతికి ప్రాధాన్యత ఇచ్చారని మరియు భారతదేశంలోని అన్నపూర్ణ రాష్ట్ర పరీవాహక ప్రాంతంగా వ్యవసాయ ఉత్పాదకతను పెంచే దృష్ట్యా నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రైతులకు సబ్సిడీలు అందించడం మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా విధానాలను సమర్థవంతంగా అమలు చేశారని,నాగార్జున సాగర్ మరియు శ్రీశైలం వంటి మార్గదర్శక నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం నిజంగా ఆయన సమగ్ర ఆర్థిక అభివృద్ధి యొక్క దార్శనిక ప్రణాళిక మరియు అమలుకు ప్రబల నిదర్శనమని కొనియాడారు.సర్పంచ్ నుండి రాష్ట్రపతి వరకు ప్రజా జీవితంలో ఉన్నత నైతిక ప్రమాణాలకు ఆయన చేసిన నిబద్ధతకు ఉదాహరణగా, భారతదేశం యొక్క 30వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ నీలం సంజీవ రెడ్డి సంపన్నమైన రాష్ట్రపతి భవన్ నుండి చిన్న నివాసానికి మారతానని మరియు 70 శాతం జీతం కోత తీసుకుంటానని ప్రకటించారని,ఈ అసాధారణమైన నిర్ణయం భారతదేశంలోని అభివృద్ధి చెందిన ప్రజల పట్ల రెడ్డి యొక్క కఠినత్వం మరియు సానుభూతికి ప్రతీకగా చరిత్రలో నిలిచిపోతుందని ప్రొఫెసర్ వెంకట రామి రెడ్డి వక్కాణించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సిహెచ్. అప్పారావు మాట్లాడుతూ,డాక్టర్ నీలం సంజీవరెడ్డి ఆనాడు దూర దృష్టితో స్థాపించిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఈనాడు తన 70 వసంతాల చరిత్రలో ఎందరో లబ్ద ప్రతిష్టులైన విద్యావేత్తలను అందించి, వెనుకబడిన రాయలసీమ జిల్లాలకే కాకుండా దేశ విదేశాలలో మహోన్నతమైన విశ్వవిద్యాలయంగా విరాజిల్లుతున్నదని స్పష్టం చేశారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలన ట్రిబ్యునల్ మాజీ అధ్యక్షుడు మరియు రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ జి. యతిరాజులు మాట్లాడుతూ,డాక్టర్ నీలం సంజీవరెడ్డి పేరిట స్మారక ఉపన్యాసం మరియు రాష్ట్ర పురస్కారాలను ఏర్పాటు చేసి రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా కార్యక్రమాలను నిర్వహిస్తున్న అగ్రశ్రీ సంస్థకు ఆర్థికంగా, మౌలికంగా,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలతో పాటు,పురస్కార గ్రహీతలు మరియు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తగిన ప్రోత్సాహకాన్ని అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సూచించారు.తదుపరి 2025 సంవత్సరానికి గాను డాక్టర్ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర పురస్కారాలను ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ అధ్యక్షుడు ఆచార్య వై వెంకట్రామి రెడ్డికి విశిష్ట రత్న; ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ బి శేషశైనా రెడ్డికి న్యాయ శిరోమణి; గీతం విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య ఎస్ దయానందకి విద్యా శిరోమణి; ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ జి వి పూర్ణచంద్ కి వైద్య శిరోమణి రాష్ట్ర పురస్కారాలను ముఖ్యఅతిథి ఆచార్య అప్పారావు బహుకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర పురస్కార గ్రహీతల గౌరవార్థం అగ్రశ్రీ సంస్థ ప్రచురించిన విశేష సంచికను అతిథులు ఆవిష్కరించారు.రాజనీతి మరియు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం అధిపతి ఆచార్య బివి మురళీధర్ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభమైన కార్యక్రమంలో డాక్టర్ నీలం సంజీవరెడ్డి స్మారకోపన్యాసం మరియు పురస్కారాల ఏర్పాటు లక్ష్యాలను అగ్రశ్రీ సంస్థ సంచాలకుడు డాక్టర్ డి సుందరరామ్ వివరించారు.వివిధ రాష్ట్రాల గవర్నర్లు మరియు ప్రముఖులు పంపిన సందేశాలను,పురస్కార గ్రహీతల బయోడేటా సమాచారాన్ని ఆకాశవాణి పూర్వ విశ్రాంత సంచాలకుడు ఏ మల్లేశ్వర రావు చదివి వినిపించారు.తిరుపతి నగరంలోని పుర ప్రముఖులు,విద్యావేత్తలు, న్యాయవాదులు,శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వివిధ విభాగాల అధ్యాపక మరియు విద్యార్థిని విద్యార్థులు హాజరైన కార్యక్రమంలో అగ్రశ్రీ సంస్థ ఉపాధ్యక్షుడు డి.సాయి కుమార్ వందన సమర్పణ చేశారు.

# అన్నదాతలకు ఏది భరోసా, రైతు భరోసా పథకం ఊసేత్తని కూటమి ప్రభుత్వం,

ఎమ్మిగనూరు, జులై, 25( శ్రీ చక్ర ):- కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం టిడిపి, బిజెపి కూటమి ప్రభుత్వాలు కలిసి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ అంటూ పంట పెట్టుబడికి నిధులను తక్షణమే రైతుల అకౌంట్ కి జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు, పీఎం కిషన్, అన్నదాత సుఖీభవ నిధులను రైతులకు జమ చేయకుండా రేపు, మాపు అంటూ జూన్, జూలై, ఆగస్టు మాసం వచ్చినా కూడా నెలల కొద్ది కాలక్షేపం చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై అన్నదాతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన కూడా రైతులకు మాత్రం ఇన్పుట్ సబ్సిడీ కానీ, పంట నష్టపరిహారం కానీ, పెట్టుబడి సహాయానికి అన్నదాత సుఖీభవ నిధులు కానీ ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి ఒక్క రూపాయి కూడా వేయకుండా కూటమి ప్రభుత్వం చాలా మొండి వైఖరిని అవలంబిస్తుందని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంత రైతులు కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ లో





పంటలకు అవసరమయ్యే యూరియాను కూడా ఇవ్వలేకపోతుందని గ్రామీణ ప్రాంతా రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతులకు సకాలంలో యూరియాను సరఫరా చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని నెలకొన్న పెస్టిసైడ్స్ , ఎంటర్ ప్రైజెస్ షాపులలో పిచికారి మందులలో నకిలీ బయో మందులను మరియు కల్తీ విత్తనాలను అన్నదాతలకు అంటగడుతున్న షాప్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం( ఏఐకేఎస్) ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం వ్యవసాయ శాఖ అధికారి ఏడి కి వినతి పత్రాన్ని అందజేశారు.

# జిల్లాలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసిరావాలి ..

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం జూలై 25 శ్రీచక్ర శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీరో పావర్టీ పీ4పై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ భీమవరం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించి తాను కూడా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా భాగాస్వాములు అవుతారని చెప్పారు. అందరిలో చైతన్యం నింపేలా మరింత మంది సంపన్నులు మార్గదర్శులుగా ముందుకు వచ్చేలా తన నిర్ణయం దోహద పడుతుందని అన్నారు.0 పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని, పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దీనిని విజయవంతం చేసేందుకు అత్యుత్తమ విధానాలను అన్ని చోట్లా అమలు చేసి చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలని నిర్దేశించారు. ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలని చెప్పారు. అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతో పాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలని





నిర్దేశించారు. పీ4 కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు రాష్ట్రస్థాయిలో దాతలు ముందుకు వస్తే వారిచ్చే నిధుల కోసం కామన్ ఫండ్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా బంగారు కుటుంబాలకు సాయం అందించవచ్చని సీఎం స్పష్టం చేశారు. మార్గదర్శులుగా 57,503 మంది నమోదు ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకునేలా చూడాలని మరోసారి అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షల మంది మార్గదర్శుల అవసరం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని, విశాఖపట్నం జిల్లా ఈ విషయంలో చివరిన ఉందని వెల్లడించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్ ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపెట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తొలుత ఎ ంఎ ం ఓజీతీజీణజీటజీతీబతి క్యాప్షన్‌తో పీ4 లోగోను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ మార్గదర్శకుల రిజిస్ట్రేషన్ ను వేగవంతం చేయాలన్నారు. పిఫోర్ అమల్లో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. సెక్టార్లవారిగా సమావేశాలను ఏర్పాటు చేసి మార్గదర్శకులు ముందుకొచ్చేందుకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, సిపిఓ కె.శ్రీనివాసరావు, డ్వామా పిడి డాక్టర్ కేసిహెచ్ అప్పారావు, డి ఆర్ డి ఎ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలను బలోపేతం చేయాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీతాబాయ్



భీమవరం/ తణుకు జూలై 25. శ్రీ చక్రపశ్చిమగోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీతాబాయ్ తణుకు పట్టణంలోని బ్యాంకు కోలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిబ్బంది హాజరు,ఓ.పి.రోగులకు అందుతున్న సేవలు నమెదు, మందులు అందుబాటు, ఈ హెచ్ ఆర్ నమెదు, అబా ఐడి లు,, ఆరోగ్య సమాచారం కూడిన ఐ.ఇ.సి గోడ పత్రికల ప్రదర్శన తదితర అంశాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలను బలోపేతం చేయాలని అదేవిధంగా మున్సిపల్ సిబ్బందితో సమన్వయంతో పారిశుద్ధ్య కార్యక్రమంలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, రక్షిత మంచినీరు వినియెగించడం ద్వారా సీజన్లో డయేరియా ప్రబలకుండా నియంత్రణ చేయవచ్చని ఆరోగ్య సిబ్బంది వార్డుల్లో ఆరోగ్య సర్వే తరచూ నిర్వహణ చేయాలని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# డిక్కీ లో డబ్బులు దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్

### భీమవరం వన్ టౌన్ స్టేషన్ సీఐ ఎం. నాగరాజు



భీమవరం జులై 25 శ్రీ చక్రమోటార్ సైకిల్ డిక్కీలో నగదు దొంగతనం చేసిన ఇరువురి ముద్దాయిలను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు భీమవరం డిఎస్పి ఆర్. జయసూర్య శుక్రవారం తెలిపారు.ముద్దాయి వివరాలు 1. మేకల బాలరాజు, తండ్రి: అప్పారావు, వయస్సు 40 సం.లు, కులము: ఎర్ర గొల్ల, సుందరయ్య పేట గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం జిల్లా. 2. దాసు రబి ఏరవి, తండ్రి: అప్పారావు , వయస్సు 40సం.లు, కులం: ఎర్ర గొల్ల , భాంజా నగర్, గంజాం జిల్లా, ఒడిస్సా రాష్ట్రము.కేసు వివరాలు భీమవరం పట్టణ పరిధిలో కళాభవన్ వీధిలో ఫిర్యాది అయినా ముద్దన రమేష్ బాబు తన వ్యాపార నిమిత్తం ఈనెల 4వ తేదీన.మోటార్ సైకిల్ డిక్కీలో 3 లక్షల రూపాయలు పెట్టుకుని తెలిసిన వారి ఇంటికి వెళ్లి తిరిగి వచ్చేసరికి పై తెలిపిన ఇరువురు ముద్దాయిలు ఫిర్యాది బండి డిక్కీలో గల మూడు లక్షల రూపాయలను దొంగతనం చేసినట్లు భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేయగా అంతటా సీఐ క్రైమ్ నెంబర్ . 161/2025,జ/బ.303(2) బీన్స్ గా కేసు నమోదు చేసినారు. దర్యాప్తు వివరాలు భీమవరం పోలీస్ స్టేషన్ సిఐ ఎం. నాగరాజు భీమవరం డి.ఎస్.పి . ఆర్. జి. జయసూర్య ఆదేశాల మేరకు ఎస్ ఐ కిరణ్ కుమార్ , ఎస్ ఐ వీర్రాజు సిబ్బందిని టీములుగా ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు సెల్ లొకేషన్ లో ద్వారా పై ఇరువురి ముద్దాయిలను గుర్తించినారు. ఈనెల తొమ్మిదో తేదీన ముద్దాయి బాలరాజును అరెస్టు చేసినారు. తదుపరి మరొక ముద్దాయి దాసు రబి ఏరవి శుక్రవారం అరెస్టు చేసి అతని వద్ద నుంచి 3 లక్షల రూపాయలు రికవరీ చేసినారు. సందర్భంగా భీమవరం డిఎస్పి. ఆర్. జి. జయ సూర్య భీమవరం పట్టణ ప్రజలకు ఇటువంటి దొంగతనాలు విషయములో జాగ్రత్త వహించమని తెలియజేస్తూ, సదరు కేసును దర్యాప్తు చేసిన భీమవరం వన్ టౌన్ సి ఐ ఎం. నాగరాజు ని, ఎస్ ఐ కిరణ్ కుమార్ ని, ఎస్ ఐ వీర్రాజు ని మరియు క్రైమ్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించినారు.

# పార్టీ నిర్మాణంపై పవన్ దృష్టి



విజయవాడ, జూలై 25 జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే నెల నుంచి పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టనున్నారు. పదవులపైన కూడా క్లారిటీ ఇచ్చే అవకాశముంది. పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవుల విషయంలోనూ జనసేనాని కొంత కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం. ఇన్నాళ్లూ సినిమా షూటింగ్ లలో బిజీగా ఉన్న పవన్ కల్యాణ్ ఇక పార్టీకి 2014 నాటి హైప్ తెచ్చే ప్రయత్నంలో ఉన్నారట. ఇందుకోసం అనేక నియోజకవర్గాలలో సర్వేలు కూడా చేయిస్తున్నారు. తమకు పట్టున్న జిల్లాల్లో కొంత పార్టీని మరింత బలోపేతం చేసిన తర్వాత మిగిలిన నియోజకవర్గాలకు పార్టీని విస్తరించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. పవన్ కల్యాణ్ తన ఇమేజ్ ఏ మాత్రం తగ్గకుండా చేస్తున్న ప్రయత్నాలు క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలన్న ప్రయత్నంలో ఉన్నారు. అవసరమైతే ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించడానికి కూడా సిద్ధమయినట్లు కనిపిస్తుంది. ఇటీవల మీడియాలకు ఇంటర్వ్యూలు ఇస్తూ కూటమిలో అన్ని పార్టీలు సమన్వయంతో కలసి పనిచేస్తున్నాయని చెప్పిన పవన్ కల్యాణ్ రాజధాని అమరావతి భూములు అదనంగా సేకరించే విషయంలో మాత్రం తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేశారు. రాజధానికి అదనపు భూమిని ఇవ్వడంలో బలవంతం ఏమీ లేదని, ఇష్టపూర్వకంగా ఇస్తేనే ప్రభుత్వం తీసుకుంటుందని, బలవంతంగా మాత్రం తీసుకోదని ప్రభుత్వం తరుపున చెప్పారంటే ఆయన అదనపు భూ సేకరణను వ్యతిరేకించినట్లే కనపడుతుంది. రాజధాని రైతుల్లో నెలకొన్న అసంతృప్తిని ఆయన గమనించి ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనిపిస్తుంది. జనసేన ఎమ్మెల్యేలతో పాటు కూటమి పార్టీల్లోని ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను కూడా ఆయన పసిగట్టినట్లు సమాచారం. స్థానికంగా సమస్యలను పరిష్కరించలేకపోతుండటంతో నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేల పనితీరు పట్ల అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. జనసేనకు చెందిన ఇరవై మంది ఎమ్మెల్యేల్లో దాదాపు పదిహేను మంది ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉన్నట్లు సర్వే ద్వారా తేలడంతో వారిని పిలిచి క్లాస్ పీకేందుకు సిద్ధమయ్యారని చెబుతున్నారు. త్వరలోనే ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి రానున్న నాలుగేళ్ల పాటు కష్టపడి పనిచేసి మంచి మార్కులు తెచ్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దక్కవన్న హెచ్చరికలు కూడా పవన్ జారీ చేసే అవకాశముందని తెలిసింది. మొత్తం మీద ఆగస్టు నెలలో ఎమ్మెల్యేలకు పవన్ కల్యాణ్ సీరియస్ గానే వార్నింగ్ ఇచ్చే అవకాశముంది.

# సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల స్థాయిని పెంచే ర్యాంపు పథకం అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

## పారిశ్రామికవేత్తలకు ఉపయోగపడేలా ఉద్యమ్ వర్క్ షాపులు నిర్వహించాలి



పరిశ్రమల స్థాపనకు అందిన ధరఖాస్తులకు నిర్ణీత గడువులోపుగా అనుమతులను మంజూరు చేయాలి...జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం జూలై 25 శ్రీ చక్ర శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు.ముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై జిల్లా పరిశ్రమల అధికారి తీసుకున్న చర్యలను నివేదించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ర్యాంపు పథకం అనేది సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ముఖ్య ఉద్దేశం ఎంఎస్ఎంఈల స్థాయిని పెంచడం అన్నారు. జిల్లాలో ఈ పథకం అమలకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఉద్యమ్ నమోదు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఆన్లైన్ ఆధారిత విధానం అన్నారు. ఉద్యమ్ వర్క్ షాప్ ద్వారా ఉద్యమ్ నమోదుపై అవగాహన కల్పించడం, ఎం ఎస్ ఎం ఇ ల ప్రయోజనాలు వివరించాలన్నారు. వర్క్ షాప్ లు ఉపయోగకరంగా, ఫలప్రదంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి ఉద్యమ్, వెండర్ డెవలప్మెంట్ నైపుణ్యఅభివృద్ధి కార్యక్రమాలు ఎంతో కీలకమైనవని వీటిపై అవగాహన, నిపుణులకు శిక్షణ, లబ్ధిదారులకు ప్రయోజనం కలిగే విధంగా ఈ వర్క్ షాప్ లు నిర్వహించాలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే కేవలం అనుమతులు ఇవ్వడం కాదని, పరిశ్రమలు ఎదగడానికి, తాము ఎదుర్కొనె అన్ని సమస్యలకు ప్రభుత్వ స్థాయిలో పరిష్కార మార్గాలు కల్పించడం అనే విశాల దృష్టితో వ్యవహరించవలసి ఉందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతమైన పారిశ్రామిక వాతావరణాన్ని కల్పించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు జిల్లాలో సెప్టెంబర్ నెలాఖరు నాటికి 28 ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్ షాప్ లు, 22 ఎంటర్ప్రెనేర్ షిప్ మరియు స్కిల్ డెవలప్మెంట్ వర్క్ షాపులు నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు యూనిట్ల స్థాపన, పారిశ్రామిక పెట్టు బడులపై అవగాహన కల్పించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగు పెట్టాలనుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జులై 3వ తేదీ నుండి ఇప్పటివరకు వివిధ శాఖల అనుమతుల కోసం 193 ధరఖాస్తులు రాగా 185 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, మరో 8 ధరఖాస్తులు పరిష్కరించవలసి ఉందన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ప్రోత్సాహం ఎం ఎస్ ఎం ఈ వివిధ రాయితీ పాలసీ కింద 15 యూనిట్లకు 2 కోట్ల రూపాయలు మంజూరుకు అనుమతించడం జరిగిందన్నారు. పిఎంఈజీపి పథకం 2025 - 26 కింద యూనిట్ల స్థాపనకు 11 దరఖాస్తులను బ్యాంకులకు పంపడం జరిగిందని, 73 యూనిట్లు స్థాపించడం జరిగిందని, మిగిలినవి కూడా త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా ప్రధానం కార్యదర్శిగా: సలాది వీరబాబు

## పదవి మరింత బాధ్యతని పెంచింది పలువురు బిజెపి శ్రేణులు హర్షం,అభినందనలు



సలాది వీరబాబు



కొప్పన లక్ష్మి



పైడికొండల రామకృష్ణ

కాజులూరు, జూలై 25( శ్రీచక్ర)కోనసీమ జిల్లా బిజెపి ప్రదాన కార్యదర్శిగా కాజులూరు మండలానికి చెందిన సలాది వీరబాబు ఎంపికయ్యారు ఈమేరకు ఆపార్టీ రాష్ట్ర అదిష్టానం ఆయన్ని ఎంపికచేసింది దీంతో ఆయన ఎంపికను బిజెపి జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ప్రకటించారు.అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షురాలుగా,జగన్నాథ గిరి బిజెపి ఎంపీటీసీ సభ్యురాలు కొప్పనలక్ష్మి ఎంపికయ్యారు . అదేవిధంగా మండలానికి చెందిన దుగ్గుదుర్రు గ్రామానికి చెందిన పైడికొండల రామకృష్ణనిజిల్లాబిజెపికార్యవర్గ సభ్యులు గాఎంపికి చేసారు. ఈసందర్భంగా వీరికి జిల్లాలో పలువురు బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. పార్టీ పట్ల మరింత బాధ్యత పెరిగింది.బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శిగా నూతనంగా ఎంపికైన సలాది వీరబూ మాట్లాడుతూ పార్టీకి తాను చేసిన సేవలు పట్ల అదిష్టానం గుర్తించి తనకు బాధ్యత గల పదవి అప్పగించడంపట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ఈపదవితో తనకు బాధ్యత మరింత పెరిగిందనినాపైఎంతో నమ్మకంతో ఈ బాధ్యతని అప్పగించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి .విశఎన్ మాధవ్ కి పెద్దలు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీసోమువీర్రాజుకి రాష్ట్ర ఉపాధ్యక్షులు మానేపల్లి అయ్యాజి వేమా కి జాతీయకిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు నల్లాపవన్ కి జిల్లా ఇన్చార్జి పొట్లూరి రామ్మోహన్ కి,అనకాపల్లి జిల్లా ఇన్చార్జి కర్రిచిట్టిబాబుకోనసీమజిల్లాభాజపాఅధ్యక్షులు అడబాల సత్యనారాయణకు వీరబాబు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలాఉండగాకాజులూరుమండల బిజెపి టీంని ఏర్పాటు చేసి పార్టీకి చేసినసేవలుగుర్తించిబిజెపి పార్టీ సముచిత స్థానం కల్పించిందని అన్నారు .2012 ఆర్ఎస్ఎస్ సంఘ సేవకుగా తన ప్రస్థానంతోమొదలుపెట్టి2014 బిజేపి పార్టీలో జాయిన్ అయ్యి మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన వీరబాబు 2019లో మండల బిజేపి అధ్యక్షులుగా బాధ్యత తీసుకుని ఆరు సంవత్సరాలు నిరాటంకంగా కొనసాగారు.ఈ వ్యవధిలోనే పార్టీ నిబంధనలు పాటిస్తూ మండలంలో పార్టీ నుంచి బలోపేతం చేసి అదిష్టానం దృష్టిలో వీరబాబు మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.దీంతో ఆయన సేవలను పార్టీ అదిష్టానం మరోసారి గుర్తించి ఆయనకు జిల్లాలో ప్రదాన కార్యదర్శిగా ఎంపికచేసింది. దీంతో వీరబాబు కు ఆపదవో ఇవ్వడం పట్ల జిల్లా స్థాయిలో బిజేపి శ్రేణులు దీంతోపాటు పలువురు కూటమి పార్టీకి చెందిన నేతలు సైతం వీరబాబు ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్, కుట్టుమిషన్ల పంపిణీ








జీలుగుమిల్లి, జూలై 25 (శ్రీ చక్ర)ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలోని జీలుగుమిల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని ప్రారంభించారు.కార్యక్రమ ప్రారంభంలో గ్రామంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మమతా హాస్పిటల్ వైద్య బృందం వారు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ద్వారా గ్రామస్థులకు ఉచిత వైద్య సేవలు తో పాటు రక్తపరీక్షలు చేసి మందులు అందించారు.మహిళల ఆత్మనిర్భరత దృష్ట్యా మిషన్ హోప్స్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేయడం విశేషమని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఆ సంస్థ ప్రతినిధి జాషువా చేస్తున్న సేవలను ప్రశంసించారు. సేవా కార్యక్రమాల్లో ముందుండే అంబేద్కర్ యూత్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ? "పోలవరం నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఇటువంటి మెడికల్ క్యాంపులు నిర్వహించి, ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ అందించడమే మా లక్ష్యం. మమతా హాస్పిటల్, మిషన్ హోప్ సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ప్రభుత్వం తరపున మా సంపూర్ణ మద్దతు ఉంటుంది" అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనకు రవికుమార్, జీలుగుమిల్లి మండల జనసేన అధ్యక్షుడు పసుపులేటి రాము, చిర్రి శ్రీనివాస్, పూనెం ఆదిత్య, , చాట్రాతి ప్రసా దు .కొండపల్లి ప్రసా దు . గుడ్ల రాంబాబు. నాలి శ్రీను. కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తాడేపల్లి ప్యాలెస్ కు జగన్ దూరం



అమరావతి, జూలై 25, వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ కు రాలేదా? బెంగళూరు కే పరిమితం అయ్యారా? ఈ ప్రచారంలో నిజం ఎంత? ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగళూరుకి పరిమితం అవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. అయితే వారంలో మూడు రోజులపాటు తాడేపల్లి లో ఉంటూ.. మరో నాలుగు రోజులు మాత్రం బెంగళూరులో ఎక్కువగా గడుపుతున్నారు. అయితే మద్యం కుంభకోణం నేపథ్యంలో ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి జాడలేదు. ఈవారం తాడేపల్లి ప్యాలెస్ కు ముఖం చాటేసినట్లు ప్రచారం నడుస్తోంది. అందుకు తగ్గట్టుగా తాడేపల్లిలో ఎటువంటి సందడి కూడా లేదు. మద్యం కుంభకోణం కేసులు జగన్ అరెస్ట్ అవుతారన్న ప్రచారం నేపథ్యంలో ఆయన బెంగళూరుకే పరిమితం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఐదేళ్లపాటు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి వ్యవహరించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఆయన తాడేపల్లిలో భారీ ప్యాలెస్ నిర్మించుకున్నారు. అయితే సీఎంగా ఉన్నప్పుడు అదే ప్యాలెస్ ను కార్యాలయంగా మార్చుకున్నారు. పైగా ఆ ప్యాలెస్ నుంచి బయటకు వచ్చింది తక్కువ. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో సరిగ్గా ఎన్నికలకు ఏడాదిన్నర ముందు జిల్లాల పర్యటనకు సిద్ధపడ్డారు. సంక్షేమ పథకాలను ప్రారంభించే సమయంలో తాడేపల్లి పాలెస్ నుంచి బయటకు వచ్చేవారు. అయితే అలా వచ్చే క్రమంలో ఆకాశమార్గంలో ఎక్కువగా ప్రయాణించే వారన్న విమర్శ ఉంది. దానిని పక్కన పెడితే అధికారం కోల్పోయాక జగన్మోహన్ రెడ్డి తీరులో స్పష్టమైన మార్పు కనిపించింది. అప్పటివరకు తాడేపల్లిలో ఎక్కువగా గడిపే జగన్మోహన్ రెడ్డి బెంగళూరు వెళ్లడం ప్రారంభించారు. బెంగళూరులో సువిశాలమైన యలహంక ప్యాలెస్ ఆయనకు ఉంది. అక్కడే నిత్యం సమీక్షలు, సమావేశాలు జరుపుకుంటారు జగన్మోహన్ రెడ్డి.ఎన్నికల ఫలితాల తరువాత.. ప్రతి మంగళవారం సాయంత్రం తాడేపల్లికివచ్చేవారు. మూడు రోజులపాటు ఆ ప్యాలెస్ లో ఉండి తిరిగి బెంగళూరు వెళ్ళిపోయేవారు. గత కొద్ది నెలలుగా ఇదే జరుగుతోంది. కానీ ఈ వారం తాడేపల్లి పాలస్ వైపు జగన్ చూడలేదు. అసలు బెంగళూరు నుంచి బయటకు అడుగుపెట్టలేదు.




# రామ్ చరణ్ తో జాన్వీ కపూర్ రొమాంటిక్ మెలోడీ!



జాన్వీ కపూర్ టాలీవుడ్ డెబ్యూ 'దేవర'లో గ్లామరస్ పాత్రలోనే కనిపించింది. కానీ తంగ పాత్రలో నటనకు అంతగా స్కోప్ కనిపించలేదు. హీరోతో కాంబినేషన్ సన్నివేశాలు కూడా చాలా పరిమితంగానే ఉన్నాయి. అలా తారక్ తో జాన్వీకి రొమాంటిక్ సన్నివేశాలు చేసే ఛాన్స్ కు దూరమైంది. కానీ 'పెద్ది'లో మాత్రం రామ్ చరణ్ తో రొమాన్స్ కి ఏమాత్రం కొదవలేదన్నది తాజా అప్డేట్. బుచ్చిబాబు కూడా రొమాంటిక్ డైరెక్టరే. హీరోయిన్లను అందంగా ఆవిష్కరించంలో దిట్టే అని తొలి సినిమా 'ఉప్పెన'తోనే ప్రూవ్ చేసాడు. కృతి శెట్టిని వెండి తెరపై అందంగా ఆవిష్కరించిన తీరుకు యువత ఫిదా అయింది.

సినిమాలో హీరో-హీరోయిన్ మధ్య మంచి రొమాంటిక్ సాంగ్ కూడా ఉంటుంది. ఇప్పుడా ఛాన్స్ పెద్దిలో కూడా తీసుకున్నట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం 'పెద్ది' షూటింగ్ హైదరాబాద్ లోనే జరుగుతోంది. తాజా షెడ్యూల్ లో కొంత టాకీ తో పాటు ఓ పాట షూటింగ్ కూడా నిర్వహిస్తున్నారట. ఇది రామ్ చరణ్-జాన్వీకపూర్ మధ్య వచ్చే ఓరొమాంటిక్ మెలోడీ సాంగ్ అట. రెహమాన్ ఈ పాటను ఎంతో హృద్యంగాను డిజైన్ చేసాడట. ప్రేమికుల మధ్య విరహ వేదనను పాటలో హైలైట్ చేయబోతున్నారట. మొత్తానికి ఈ మాస్ కంటెంట్ ఉన్న సినిమాలో రొమాంటిక్ గీతాలకు కూడా బుచ్చిబాబు పెద్ద పీట వేసినట్లు కనిపిస్తుంది. ఈ పాట విషయంలో బుచ్చిబాబు చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడట. యువత హృదయాల్ని దోచేలా ఈ పాట ఉంటుందని భావిస్తున్నాడట. ఈ ప్రాజెక్ట్ లో రెహమాన్ భాగమయ్యారు? అంటే అందుకు కారణం కేవలం బుచ్చిబాబు పట్టుదలతోనే. టాలీవుడ్ లో ఎంతో మంది మ్యూజిక్ డైరెక్టర్లు ఉన్నా? వాళ్లందర్నీ కాదని మరీ చరణ్ ని ఒప్పించి రెహమాన్ కావాలని పట్టుబట్టి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ కోసం రెహమాన్ కూడా అంతే కసిగా పని చేస్తున్నారు. రెహమాన్ కూడా తెలుగు సినిమాకు సంగీతం అందించి చాలా కాలమవుతోంది. మధ్యలో వచ్చిన కొన్ని అవకాశాలు వదులుకున్నా పాన్ ఇడియా స్టార్ రామ్ చరణ్ చాన్స్ ను మాత్రం మిస్ చేసుకోలేదు. మ్యూజికల్ గా ఈ సినిమా సంచలనమవుతుందని అంచనాలైతే పీక్స్ లోనే ఉన్నాయి.

# చిత్రపురి కాలనీ పై వచ్చే ఆరోపణలకు క్లారిటీ ఇచ్చిన చిత్తపురి కాలనీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్



హైదరాబాద్ లోని చిత్రపురి కాలనీ పై కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ఆరోపణలతో కూడిన వ్యాఖ్యలు మీడియాలో వినిపిస్తూ ఉన్నాయి. వాటిపై ఒక క్లారిటీ ఇస్తూ చిత్రపురి కాలనీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్ మీడియాతో శుక్రవారం సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో చిత్రపరి కాలనీలో కొత్తగా నిర్మించబోతున్న సఫైర్ సూట్, రో హౌసెస్, డూప్లెక్స్ తదితర నిర్మాణాలకు సంబంధించి అలాగే టవర్స్ కి సంబంధించిన వాటిపై మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా చిత్రపురి కాలనీలో ఆరు నెలలకు ఒకసారి సమావేశం జరుగుతుంది. ఆ సమావేశంలో అందరం ఒక కుటుంబ సభ్యులులాగా కూర్చుని మాట్లాడుకుని మాకు ఉన్న సమస్యల గురించి చర్చించుకుంటాము. కానీ ఈ మధ్యకాలంలో కొంతమంది ఈ సమావేశంలో మాట్లాడకుండా చలో ఫిలిం ఛాంబర్, చలో గాంధీభవన్ అంటూ బయటికి వస్తున్నారు. వారిలో అసలు చిత్రపురి కాలనీకి సంబంధం లేని వారు కూడా ఉండటం ఆశ్చర్యకరంగా అనిపిస్తుంది. కాలనీలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నట్లు, అలాగే కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు మాట్లాడుతున్నారు. ఈ కారణంగా కాలనీలో ఉండే ఎంతోమంది కొన్ని భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికే చిత్రపురి కాలనీ ఎన్నో సంవత్సరంలో ఉంది. ఆ సమస్యల నుండి ఎలా బయటపడాలి అని ఒక కుటుంబం లాగా అందరం కలిసి ముందుకు వెళ్తున్నాము. అవినీతి జరిగింది అంటూ మా దగ్గర ఆధారాలు ఉన్నాయని మాట్లాడేవారు వారి దగ్గర ఉన్న ఆధారాలు తీసుకుని వస్తే బహిరంగంగా మాట్లాడేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసాము. కాని ఎవరు రాలేదు. అంతేకానీ ఈ సమావేశం వ్యక్తిగతమైనది కాదు. చిత్రపురి కాలనీలో 4713 కుటుంబాలు ఇప్పటికే నివాసం ఉంటున్నారు. 700 నుండి 850 కోట్ల మధ్య ఉన్న చిత్రపురి కాలనీ పై సుమారు 3000 కోట్లకు పైగా అవినీతి జరిగినట్లు మాట్లాడుతున్నారు. చిత్రపురి కాలనీ స్థలం ఉచితంగా రాలేదు. ఆరోపణలు చేసే వారితో బహిరంగంగా మాట్లాడేందుకు ఈరోజు లైవ్ పెట్టి మరి మీడియా సమక్షంలో మాట్లాడేందుకు ఈ సమావేశానికి రావడం జరిగింది. కోర్టులో ఉన్న కొన్ని విషయాలపై నేను మాట్లాడలేను కాని మిగతా వాటిపై నేను మాట్లాడతాను " అంటూ మీడియా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఫిలిం ఛాంబర్ ను ఒక పెద్దదిగా చూసుకొని ఏదైనా సమస్య వస్తే ఛాంబర్ ముందుకు తీసుకుని వచ్చే తరుణంలో నేడు ఈ సమాసాన్ని ఫిలిం చాంబర్లో నిర్వహించడం జరిగింది. చిత్రపురి కాలనీలో జాయిన్ కావాలంటే కచ్చితంగా సినీ కార్మికులయ్యే ఉండాలి. ప్రస్తుతానికి సుమారు 60 శాతం మాత్రమే అలా ఉన్నారు. కొంతమంది అమ్ముకుని బయటకు వెళ్లిపోయారు. 2009లోనే పర్మిషన్లు తీసుకుని రో హౌసులు నిర్వహించడం జరిగింది. ఆ తర్వాత 2017లో కూడా మరికొన్ని పర్మిషన్లతో ఉ+2గా మరి కొన్ని రో హౌసులు నిర్మించడం జరిగింది. అవి అన్ని పెర్మిషన్ తోనే జరిగాయి కాని కొంతమంది కేసులు పెట్టిన కారణంగా ఆ కట్టడాలు ఆపడం జరిగింది. ఇప్పటికీ ఉన్న రేట్లు అన్ని సమావేశంలో చర్చించుకుని ఫిక్స్ చేసినవే. అలాగే కాలనీ పై ఉన్న అప్పును దృష్టిలో పెట్టుకొని ఆ రేట్లు నిర్ణయించడం జరిగింది. సఫైర్ సూట్ నిర్మించేందుకు అన్ని పర్మిషన్లతోనే ముందుకు వెళ్తున్నాము. శ్రావణమాసంలో కొత్త నిర్మాణాలు మొదలుపెట్టనున్నాము. చుట్టుపక్కల ఉన్న ఎన్నో గేటెడ్ కమ్యూనిటీలకు తగ్గట్లు అన్ని రకాల ఎమినిటీస్ తో సఫైర్ సూట్ నిర్మించబోతున్నాము. ఈ కొత్త ప్రాజెక్టు పూర్తి కాకపోతే కాలనీ మనుగడకే సమస్య వచ్చే అవకాశం ఉంది. అందుకే పూర్తిగా పర్మిషన్లు తీసుకుని ముందుకు వెళ్తున్నాము. దానిని పూర్తి చేసి ఉన్న సమస్యలు అన్నిటిని సాల్వ్ చేసే దిశగా ముందుకు వెళ్తున్నాము. మొత్తం 51 అంతస్థుల భవనంలో సఫైర్ సూట్ ప్లాన్ చేస్తున్నాము. చిత్రపురి కాలనీలో నీటి సమస్య అనేదే లేదు. నిరంతరం మంజీరా నీటి సరఫరా ఉంటుంది. కాలనీలో చిత్ర పరిశ్రమకు సంబంధించి ఎవరికి కూడా అన్యాయం జరగకుండా అందరికీ సరైన మెంబర్షిప్ లు ఉంటే కచ్చితంగా వారికి ఫ్లాట్ వచ్చేందుకు మా కమిటీ పూర్తి సహకారం అందించి వారికి ఫ్లాట్ వచ్చేలా పనిచేస్తుంది. వారికి ఫ్లాట్లు ఇచ్చేందుకు కూడా రెడీ గానే ఉన్నాయి. వచ్చే సెప్టెంబర్ నెలలో జనరల్ బాడీ మీటింగ్ ఉంటుంది. ఆ మీటింగ్ లో ఆరోపణలు చేసేవారు వివరణ ఇవ్వాలి. ఆ వివరణ ఆధారంగా చర్యలు ఉండబోతాయి. ఇప్పటికీ చిత్రపురి కాలనీ పై ఉన్న సుమారు 170 కోట్ల రూపాయల అప్పును తెర్చాలంటే సఫైర్ సూట్ కేవలం 48 నెలలలో పూర్తిచేస్తే ఆ అప్పును తీర్చే అవకాశం ఉంది. అంతేకానీ చత్రపతి కాలనీలోని సభ్యులపై ఆ అప్పు పడదు. 2023 తర్వాత ఎటువంటి రిజిస్ట్రేషన్లు చేయలేదు. ఒకవేళ అలా చేసిన 336లో సినీ కార్మికులు కాని వారు ఎవరైనా ఉంటే వారిని తీసేయడానికి అనిల్ కుమార్ కమిటీ సపోర్ట్ చేస్తుంది. సినీ జర్నలిస్టులకు కూడా చిత్రపురిలో ఫ్లాట్లు ఇవ్వడం జరిగింది. ఇప్పటికి కూడా సినీ జర్నలిస్టులకు, డిస్ట్రిబ్యూటర్లకు, ఎగ్జిబిటర్లకు అలాగే 24 క్రాఫ్ట్ లో తమ అసోసియేషన్ ద్వారా వస్తే ఫ్లాట్లు ఇవ్వడానికి సిద్ధంగానే ఉన్నాము. గతంలో లోన్స్ కట్టలేని పరిస్థితులలో ఆక్షన్ వేసే పరిస్థితి వచ్చింది. అటువంటి సమయంలో చదలవాడ శ్రీనివాస్ గారు చిత్రపురి కాలనీకి అండగా నిలబడ్డారు. ప్రభుత్వం వారు ఇప్పటికే వేసిన కమిటీ వారు ఎవరైనా సినీ కార్మికులకు న్యాయంగా ఫ్లాట్ వెళుతుంది అని చెప్తే కచ్చితంగా వారికి ఫ్లాట్ ఇస్తాము. సభ్యులను తీయాలంటే రెండు ప్రక్రియలు మాత్రమే ఉంటాయి. ఒకటి సరైన సమయంలో డబ్బులు కట్టకపోవడం వల్ల తీసేస్తాము. లేదా సినీ కార్మికులు కాని వారిని తీసేస్తాము. ఈ రెండు కారణాలు కాకుండా సభ్యులను తీసేసే అవకాశం ఎవరికీ లేదు. ఈ కార్యక్రమంలో చిత్రపురి కాలనీకి సంబంధించిన సెక్రటరీ దొరై , కమిటీ మెంబర్లు లలిత, రామకృష్ణ, రఘు, లహరి తదితరులు పాల్గొన్నారు.



# అమ్మడిలో ఆ బెంగ కనపడట్లేదే..?



ఉప్పెనతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి అంతకుముందు మోడలింగ్ లో మెప్పించింది. ఐతే ఒక సినిమా చేసే దాకా ఆమెకు పెద్దగా గుర్తింపు రాలేదు. ఐతే ఎప్పుడైతే ఉప్పెన బ్లాక్ బస్టర్ అయ్యిందో అమ్మడు సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ ఫ్లోలో వరుస క్రేజీ ఛాన్స్ లు అందుకుంది. తొలి సినిమా హిట్టు పడితే ఆ పాజిటివిటీ వేరేలా ఉంటుంది. ఐతే అదొక్కటే ఉంటే సరిపోదు తర్వాత సినిమాలు ఆడియన్స్ ని ఎంగేజ్ చేయాలి. ఒకటి కాకపోతే మరొకటైనా అదే రేంజ్ సక్సెస్ సాధించాలి. ంశ్రీబనీ ఖీవజీట - సందీప్ రెడ్డి వంగాకు థ్యాంక్స్ చెప్పిన బాలీవుడ్ డైరెక్టర్ కానీ బ్యాడ్ లక్ ఏమో కానీ ఉప్పెన హిట్ తర్వాత శ్యాం సింగ రాయ్, బంగార్రాజు సినిమాలతో పర్వాలేదు అనిపించుకున్న కృతి శెట్టి ఆ తర్వాత చేసిన సినిమాలన్నీ కూడా నిరాశ పరిచాయి. కృతి శెట్టి చేస్తున్న సినిమాలన్నీ ఫెయిల్ అవ్వడంతో ఆమె గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. లాస్ట్ ఇయర్ శర్వానంద్ తో మనమే సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమా తో కూడా అమ్మడు పెద్దగా మెప్పించలేదు. సినిమా ఫలితాలు ఎలా ఉన్నా నటిగా కృతి శెట్టి కూడా అంత గొప్ప పర్ఫార్మెన్స్ లు ఇచ్చింది లేదు. అందుకే మిగతా హీరోయిన్స్ లానే ఆమెను కూడా లైట్ తీసుకున్నారు ఆడియన్స్. ప్రేక్షకులు ఆసక్తి చూపిణట్లేదు కాబట్టే దర్శక నిర్మాతలు కూడా ఆమెను తీసుకోవట్లేదు. ఐతే తెలుగులో వర్క్ అవుట్ కావట్లేదని తమిళ్ కి షిఫ్ట్ అయ్యింది కృతి శెట్టి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది కృతి. ంశ్రీబనీ ఖీవజీట - విశ్వంభర డ్యాన్స్ స్టార్మ్ షురూ! ఐతే సినిమాల ఛాన్స్ లు ఎలా ఉన్నా తన సోషల్ మీడియా ఫోటో షూట్స్ విషయంలో వెనక్కి తగ్గట్లేదు కృతి శెట్టి. మొదట్లో గ్లామర్ షో విషయంలో డౌట్ పడ్డ కృతి శెట్టి ఈమధ్య రెచ్చిపోయి మరీ గ్లామర్ షో చేస్తుంది. ఐతే ఈ షోల వల్ల ఏమైనా అవకాశాలు వస్తాయా లేదా అన్నది చూడాలి. ఐతే అవకాశాలు రావట్లేదు అనే బెంగ ఏమాత్రం తనలో కనిపించకుండా ఫోటో షూట్స్ తో మెప్పిస్తుంది కృతి శెట్టి. మరి అమ్మడు తిరిగి టాలీవుడ్ లో ఎప్పుడు కంబ్యాక్ ఇస్తుందో చూడాలి. కోలీవుడ్ లో మాత్రం చేస్తున్న రెండు సినిమాల మీద కృతి శెట్టి చాలా హోప్స్ పెట్టుకుంది. మరి ఈ సినిమాలతో అమ్మడి ఫేట్ మారుతుందేమో చూడాలి.







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**